


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 21 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 118
పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ ద్వాదశి మ.12.42, పునర్వసు మ.3.36 వర్జ్యం రా.12.39 నుంచి 2.22 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.52 నుంచి 12.38 వరకు




## జమ్ము అభివృద్ధి కోసమే
# ఆర్టికల్ 370 రద్దు

- వారసత్వ రాజకీయాల వల్లే ఈ ప్రాంతంలో వెనుక బాటు
- వంశపారంపర్య రాజకీయాల భారాన్ని ఇక మోయాల్సిన పనిలేదు
- బసోహ్లి ప్రాంతానికి చెందిన స్వయం సహాయక బృందం అధినేత కీర్తిపై ప్రశంసలు
- కోటి మంది మహిళల్ని లక్షాధికారులను చేసేందుకు లఖపతి దీదీ కార్యక్రమం
- ఆర్టికల్ 370పై యామీ గౌతమ్ సినిమాపై ప్రశంసలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు
- జమ్మూ పర్యటనలో ప్రధాని మోడీ

*మంగళవారం జమ్మూలో ప జమ్మూలో 30,500 కోట్ల విలువైన అభివృాఎద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సంభాషించారు. ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతం దశాబ్దాలుగా వంశపారంపర్య రాజకీయాల భారాన్ని మోయాల్సి వచ్చిందని ప్రతిపక్షాలపై మండిపడ్డారు.అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు.*



6లో

## మార్చి 9 తరువాత లోక్‌సభ
# ఎన్నికల షెడ్యూల్

- కసరత్తు దాదాపు పూర్తి చేసిన ఎన్నికల సంఘం
- గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న ఈసీ అధికారుల బృందాలు
- లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు
- మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటనకు అవకాశాలు
- ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు




6లో

*సార్వత్రిక ఎన్నికల తేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం.*

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 73 వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్
- 349 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 75 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 4 శాతానికిపైగా లాభపడ్డ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేరు విలువ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాజధానుల పేరుతో
# మూడు ముక్కలాట

- ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్
- మరో రెండు నెలల్లో టీడీపీ - జనసేన ప్రభుత్వం
- ఉత్తరాంధ్రను వైసీపీ గంజాయికి కేంద్రంగా మార్చింది
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



2లో

*మూడు రాజధానుల పేరుతో జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ఉత్తరాంధ్రకు జగన్ శనిలా మారారని అన్నారు.*

## రహదారులకు
# మహర్దశ

- ముఖ్యమంత్రి చొరవతో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి పచ్చజెండా
- రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియల వేగవంతం
- జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

*రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షణ భాగం (చౌటుప్పల్-అమన్గల్-షాద్నగర్-ంగారెడ్డి- 182 కి.మీ) జాతీయ రహదారి ప్రకటనకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయి.*



3లో

## తెలంగాణలో 17 ఎంపీ
# స్థానాలు మావే

- మూడోసారి మోడీయే ప్రధాని
- సింగిల్‌గా 350పైగా సీట్లు గెలుస్తాం
- ఎన్డీయే భాగస్వామ్యంతో 400పైగా సీట్లు
- విజయసంకల్ప యాత్రలో కేంద్రమంత్రి బిఎల్ వర్మ

*దక్షిణ భారతదేశంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడమే గాక తెలంగాణలో 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడం, 400 ఎంపీ స్థానాలను గెలుచుకొని మోడీని మరోకసారి దేశ ప్రధాని చేయడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి బిఎల్ వర్మ అన్నారు.*



3లో

## అంతా ఇంతే!




వయసు మీద పడటంతో మేడం పెద్దల సభకు వెళ్తున్నారు

## నిబంధనలకు విరుద్ధంగా
# డీఎస్సీ నోటిఫికేషన్



2లో

- ఎలా ఇస్తారని సర్కారును నిలదీసిన ఏపీ హైకోర్టు
- రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల భర్తీ ప్రక్రియ అంతా అపసవ్యం
- బీఎడ్ అభ్యర్థులు రెండేళ్ల బ్రిడ్జి కోర్స్ చేసిన తర్వాతే.. బోధనకు అనుమతిస్తామన్న ఏజి
- బ్రిడ్జి కోర్సుకి చట్టబద్ధత ఏముందని ఏజీని నిలదీసిన న్యాయస్థానం

# పిల్లల చదువుకు ప్రోత్సాహం

- పేద కుటుంబాలకు జగనన్న ప్రభుత్వం పెళ్లి కానుక
- కళ్యాణమస్తు, షాదీ తోఫా రూ. 78.52 కోట్ల నిధులను విడుదల చేసిన జగన్ మోహన్ రెడ్డి
- చదువును ప్రోత్సహించే క్రమంలో వరుడు, వధువు ఇద్దరూ పదో తరగతి చదివి ఉండాలనే నిబంధన పెట్టామన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



2లో

## ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్
## ప్రధాని ద్వారా జాతికి అంకితం



3లో

- నేను గైనకాలజిస్ట్‌ని... బిడ్డను తల్లి ఎలా చూసుకోవాలో నాకు తెలుసు : గవర్నర్ తమిళిసై
- వర్చువల్‌గా ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ తమిళిసై
- తెలంగాణ, పుదుచ్చేరిలను కవల పిల్లలతో పోల్చిన వైనం

సూర్య
విజయవాడ
బుధవారం
21 ఫిబ్రవరి 2024



## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి



గోపాలవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. వాలంటీర్లు జీతం కోసం పనిచేసే ఉద్యోగులు కాదని, ప్రజా సేవకులని తెలిపారు. గోపాలవరం మండలం ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగళవారం అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలో మొత్తం 262 మంది వాలంటీర్లకు అవార్డులు ప్రదానం చేశారు. కరగపాడు సచివాలయానికి చెందిన బాలిన స్వామి కి సేవా వజ్ర అందజేయగా.. అలాగే సేవారత్న పొందిన వాదాలకుంటకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు వాలంటీర్ పెద్దిరాజు స్టేజీ కింద ఉండగా వారి వద్దకు వెళ్లి ఆయనను హోంమంత్రి తానేటి వనిత సన్మానించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అవినీతి, వివక్షకు తావు లేకుండా సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా అవార్డులను అందించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం ఆశయ సాధనకు వాలంటీర్లు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. వరుసగా మూడవ ఏడాది వాలంటీర్లకు వందనం పేరుతో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయడం ఎంతో సంతోషకరమన్నారు.

# పిల్లల చదువుకు ప్రోత్సాహం

- పేద కుటుంబాలకు జగనన్న ప్రభుత్వం పెళ్లి కానుక
- కళ్యాణమస్తు, షాదీ తోఫా రూ. 78.52 కోట్ల నిధులను విడుదల చేసిన జగన్ మోహన్ రెడ్డి
- చదువును ప్రోత్సహించే క్రమంలో వరుడు, వధువు ఇద్దరూ పదో తరగతి చదివి ఉండాలనే నిబంధన పెట్టామన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఐదో విడత నిధులను ముఖ్యమంత్రి జగన్ విడుదల చేశారు. బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లోకి నిధులను జమ చేశారు. అక్టోబరు–డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయం చేశారు. వధువుల తల్లుల ఖాతాల్లో డబ్బు జమ చేశా పేద కుటుంబాలు అప్పుల పాలు కావొద్దని, అదనంగా వాళ్ల పిల్లల చదువును ప్రోత్సహించే క్రమంలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా సాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఐదో విడత నిధుల్ని బటన్ నొక్కి లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లో ఆయన జమ చేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ దాదాపు 10,132 మంది జంటలకు, పిల్లలకు మంచి జరిగించే కార్యక్రమం జరుగుతోంది. వైఎస్సార్ కల్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా కార్యక్రమం ప్రతి పేదవాడికీ పిల్లలను చదివించే విషయంలో ఒక అడుగు ఆ చదువులను ప్రోత్సహిస్తూ కచ్చితంగా పదో తరగతి సర్టిఫికెట్ ఇద్దరికీ ఉండాలని పెట్టాం. దీని వల్ల కచ్చితంగా ఈ స్కీమ్‌లో ఎలిజబులిటీ రావాలంటే కచ్చితంగా చదివించే కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం ఇచ్చేలా ఉపయోగపడుతుంది. 18 సంవత్సరాలు వధువుకు, 21 సంవత్సరాలు వరుడికి ఉండాలన్న నిబంధన ఉండటం వల్ల పదో తరగతి ముందే 15 ఏళ్లు, 16 సంవత్సరాలకే అయిపోయినా 18 సంవత్సరాల ముందే పెళ్లి జరిగితే ఈ స్కీమ్ కు అనర్హులు కాబట్టి, ఇంటర్ మీడియట్‌కు పంపితే అమ్మ ఒడి అనే పథకం ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి ప్రతి సంవత్సరం తల్లికి అమ్మ ఒడి ద్వారా మంచి జరుగుతుంది. కచ్చితంగా ఆ ఇంటర్మీడియట్ చదివించే కార్యక్రమం దిశగా అడుగులు వేస్తారు. ఇంటర్ అయిపోయిన తర్వాత పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్ ఇచ్చే విద్యాదీవెన ఉంది. అదేమాదిరిగా వసతి దీవెన కూడా బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.20 వేల దాకా విద్యా సంవత్సరంలో ప్రతి ఏప్రిల్‌లో ఇస్తున్నాం. ఈ రెండు స్కీములు ఎలాగూ ఉన్నాయి కాబట్టి చదువులను ప్రోత్సహిస్తూ ప్రతి పాపా, ప్రతి పిల్లాడూ గ్రాడ్యుయేట్స్ అయ్యేలా అడుగులు వేయించగలుగుతున్నామన్నారు. ఖకచ్చితంగా తల్లి చదివి ఉంటే వచ్చే జనరేషన్ లో పిల్లలు కూడా చదువుల బాట పడతారు. మన కుటుంబాల భవిష్యత్ మారాలన్నా, మన తలరాతలు మారాలన్నా, మంచి ఉద్యోగాలతో మంచి జీతాలు రావాలన్నా, మంచి చదువులు మనకు చేతుల్లో ఉంటే, అదొక ఆస్తిగా మనకు వస్తే, మన తలరాతలు మార్చే ఆస్తి మన చేతుల్లోనే ఉంటుంది. గతంలో 40 వేలకు పరిమితమైన ఎస్సీలకు రూ.లక్ష దాకా తీసుకుపోయాం. కులాంతర వివాహంఅయితే రూ.1.20 లక్షల వరకు తీసుకుపోయాం.ఎస్టీలకు రూ.50 వేలకు పరిమితమైతే రూ.లక్ష దాకా తీసుకుపోయాం. కులాంతర వివాహం అయితే రూ.1.20 లక్షల దాకా తీసుకుపోయాం. గతంలో బీసీలకు కేవలం రూ.35 వేలు మాత్రమే ఇస్తుంటే దాన్ని రూ.50 వేల వరకు తీసుకుని పోవడం, కులాంతర వివాహం అయితే దాన్ని రూ.75 వేల దాకా తీసుకుపోయాం. దివ్యాంగులకు ఏకంగా రూ.1.50 లక్షల దాకా తీసుకుపోయాం. వాళ్ల కుటుంబాల్లో ఏ ఒక్కరూ, తల్లిదండ్రులు అప్పులపాలు అయ్యే పరిస్థితి రాకూడదని సబ్‌స్టాన్సియల్ అమౌంట్ పెంచి ఇస్తున్నామన్నారు. చదువులను ప్రోత్సహించే దిశగా తల్లిదండ్రులను అడుగులు వేయిస్తాయన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాం. గతంలో అరకొరగా ఇస్తున్న పరిస్థితులు. దాదాపు 17,709 మంది పిల్లలకు ఇచ్చే అరకొర కూడా దాదాపు రూ.70 కోట్లు ఎగరగొట్టిన పరిస్థితులు గతంలో ఉంటే ఏ ఒక్కరూ మిస్ కాకూడదని ఆ క్వార్టర్ అయిపోయిన వెంటనే ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. దాదాపుగా ఇది 5వ విడత. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ క్వార్టర్‌కు సంబంధించినది ఈరోజు ఇస్తున్నాం. దాదాపు రూ.78 కోట్లు ఇస్తున్నాం. ఇంత వరకు 56,194 జంటలకు మంచి జరిగింది. వారి కుటుంబాలకు, తల్లిదండ్రులకు మంచి జరిగి రూ.427 కోట్లు ఈ ఒక్క పథకానికే పిల్లల చదువులు ప్రోత్సహించేందుకు మరో ముందడుగు వేస్తున్నాం. దీని వల్ల అందరికీ మంచి జరగాలని, ఈ క్వార్టర్ లో ఏకమైన ఈ పిల్లలకు, తల్లిదండ్రులకు ఇంకా మంచి జరగాలని వాళ్లందరికీ ఇంకా మంచి జరగాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం కూడా ఇంకా మంచి జరగాలని, మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఎక్కువ ఇవ్వాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి కోరారు.

**సామాజిక విప్లవానికి నాంది : సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున**

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం మన రాష్ట్రంలో గొప్ప ప్రెస్టీజియస్ పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో గౌరవ ప్రదంగా వివాహం నిర్వహించుకునేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం, ఇంత గొప్ప కార్యక్రమం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఇప్పటికీ కళ్ళులేని కబోదుల్లా కళ్యాణమస్తు తీసేశారంటున్నారు, వారికి చెంపపెట్టు ఈ కార్యక్రమం, ఈ మధ్య బెంగళూరులో సామాజిక న్యాయంపై దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది, ఈ కళ్యాణమస్తు కూడా చదువుకు లింక్ అయింది, అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా ఏపీలో నిరక్షరాస్యత తగ్గిందని చెప్పడంతో ప్రతి ఒక్కరూ మన రాష్ట్రాన్ని పొగిడారు, సీఎంగా మీరు చేస్తున్న ఈ గొప్ప విప్లవం సామాజిక విప్లవానికి తెరతీసింది, ఏపీ ప్రజానీకం దీనిని గమనించాలని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు.

## వైసీపీ ఖాతాలో మరో మూడు ఎంపీ స్థానాలు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని మూడు రాజ్యసభ స్థానాలను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి నామినేషన్లు వేసిన విషయం తెలిసిందే. ఈ మూడు స్థానాల గెలుపుతో.. వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 11కు చేరుకుంది. ఏకగ్రీవమైన రాజ్యసభ సభ్యులకు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలను అందించనున్నారు. తాజా ఎన్నికలతో రాజ్యసభలో టీడీపీ జెండా మాయమయినట్టయింది. పార్టీ ఏర్పడిన 41 ఏళ్ల తర్వాత రాజ్యసభలో టీడీపీ సభ్యులు లేని పరిస్థితి వచ్చింది. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ దీనస్థితికి ఇది నిదర్శనం. తన పార్టీకి బలం లేకున్నా చివరి వరకు ఓటుకు కోట్లు ఫార్ములా నమ్ముకున్న చంద్రబాబు ఆ ఎత్తులు పని చేయకపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థిని దించే పని చెయ్యలేదు.

## మళ్లీ వైసీపీలో చేరిన ఆళ్ల



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైఎస్సార్‌సీపీ గూటికి చేరారు. మంగళవారం మధ్యాహ్నం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారాయన. సీఎం జగన్ కండువా కప్పి ఆర్కేను పార్టీలోకి ఆహ్వానించారు. గత డిసెంబర్‌లో వ్యక్తిగత కారణాల పేరిట వైఎస్సార్‌సీపీకి, మంగళగిరి ఎమ్మెల్యే పదవికి ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేశారు. అయితే ఆ సమయంలో ఆయన రాజీనామాపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈలోపు ఆర్కే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నెల వ్యవధి కాకముందే తిరిగి సొంత గూటికి చేరాలని ఆయన నిర్ణయించుకోవడం విశేషం. వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌కు చేరుకున్న ఆర్కే సీఎం జగన్‌ను కలిసి పార్టీలో చేరారు. సామాజిక సమీకరణాల్లో భాగంగా మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా గంజి చిరంజీవిని వైఎస్సార్‌సీపీ అధిష్టానం నియమించింది. ఈ తరుణంలో నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలను ఆర్కేకు అప్పగించవచ్చనే చర్చ జోరుగా నడుస్తోంది.

# రాజధానుల పేరుతో మూడు ముక్కలాట

- ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్
- మరో రెండు నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం
- ఉత్తరాంధ్రను వైసీపీ గంజాయికి కేంద్రంగా మార్చింది
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



పాయకరావుపేట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మూడు రాజధానుల పేరుతో జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ఉత్తరాంధ్రకు జగన్ శనిలా మారారని అన్నారు. లోకేష్ చేపట్టిన శంఖారావం యాత్ర మంగళవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో కొనసాగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పాయకరావుపేట టీడీపీకి కంచుకోట. ఇక్కడ జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ హయాంలో జరిగింది. సీఎం జగన్ బూతులు తిట్టే వారికే ఎమ్మెల్యే సీట్లు ఇస్తున్నారు. గంట సేపు కూడా జగన్ ఏ శాఖపై సమీక్ష చేయలేరు. టీడీపీ హయాంలో కట్టిన భవనాలకు వైసీపీ రంగులేశారు. జగన్ లక్షల కోట్ల రూపాయలున్న పేదవాడు. రుషికొండలో రూ.500 కోట్ల ప్యాలెస్ కట్టుకున్నారు. ఆయన పరదాల్లో ఉంటే మేం ప్రజల్లో ఉంటున్నాం. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ హామీలు ప్రకటించారు. టీడీపీ అధికారంలోకి రాగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూస్తాం. జగన్ హయాంలో ఏపీకి ఒక్క పరిశ్రమా రాలేదు. ఒక్కరికీ ఉద్యోగం దక్కలేదు. పాయకరావుపేటలో టీడీపీ – జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధిపథంలో నడిపించే బాధ్యత తీసుకుంటాం. స్థానిక ఎమ్మెల్యే బాబురావు ఓడిపోతారని తెలిసే వైసీపీ ఆయనకు టికెట్టు ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడుతున్న వారి పేర్లు ఎర్ర పుస్తకంలో ఉన్నాయి. టీడీపీ అధికారంలోకి రాగానే వారిపై జ్యుడిషియల్ విచారణ జరిపి శిక్షలు పడేలా చేస్తాం. ప్రజల కోసం పోరాడుతున్న చంద్రబాబుని అక్రమంగా జైల్లో ఉంచారు. మీరు సిద్ధం అంటున్నారు. మేమూ యుద్ధానికి సిద్ధం అంటున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు.

**వైసీపీ గుండెల్లో రైళ్లు :** ఉత్తరాంధ్రాలో శంఖారావం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టీడీపీ నేత వంగలపూడి అనిత మాట్లాడుతూ లోకేష్ శంఖారావం చూసి వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. దుర్మార్గుడి పాలనలో రాష్ట్రం అట్టుడుకుతోందన్నారు. పింఛన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్‌కి 5 ఏళ్లు పట్టిందని అన్నారు. టీడీపీ హయాంలో పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. అక్కడ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుని లోకేష్‌కు కానుకగా ఇస్తామన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇవాళ ఒక్క రోజే మూడు చోట్ల శంఖారావం సభల్లో నారా లోకేష్ పాల్గొన్నారు. ఉత్తరాంధ్రలో లోకేష్ శంఖారావం కార్యక్రమం ముగిసిందని టీడీపీ శ్రేణులు తెలిపాయి.



**ఉత్తరాంధ్రాను వైసీపీ గంజాయికి కేంద్రంగా మార్చింది : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

నర్సీపట్నం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉత్తరాంధ్రను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హయాంలో అభివృద్ధి బాటలో నడిపిస్తే వైసీపీ వచ్చిన 5 ఏళ్లలో గంజాయి సరఫరాకు కేంద్రంగా మార్చిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. నర్సీపట్నంలో జరిగిన టీడీపీ శంఖారావంలో ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం టీడీపీకి కంచుకోట అన్నారు. అయ్యన్నపాత్రుడిపై ఎన్నో కేసులు పెట్టారని, అయినా ఒక్క కేసు కూడా నిరూపించలేకపోయారని తెలిపారు. ఉత్తరాంధ్రను మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు కలిసి మోసం చేస్తున్నారు. సీఎం జగన్ సిద్ధం సభలో మతి భ్రమించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు నవ రత్నాలు ఇస్తామని చెప్పి బూతు పనులు చేసే వారికి రత్నాలు ఇస్తున్నారు. దక్షిణ భారత దేశంలో ఏపీలోనే డ్రాపౌట్లు ఎక్కువగా ఉన్నాయి. డిజిటల్ తరగతుల్ని తీసుకొచ్చిన ఘనత తెలుగు దేశానిదే. రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుంది. అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తాం. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తాం. జగన్ రెడ్డి పెట్టే అక్రమ కేసులకు భయపడేవాళ్లం కాదని లోకేష్ స్పష్టం చేశారు.

**మరో రెండు నెలల్లో టీడీపీ –జనసేన ప్రభుత్వం :** మూడు రాజధానుల పేరిట మన జీవితాలతో మూడు ముక్కలాట ఆడుతున్నారని వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ అని విమర్శించారు. అనకాపల్లి జిల్లా మాడుగుల శంఖారావం సభలో లోకేశ్ మాట్లాడారు. మరో రెండు నెలల్లో టీడీపీ – జనసేన ప్రభుత్వం ఏర్పడుతుంది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా చూసే బాధ్యత నాది. ఐదేళ్లుగా యువతకు ఉద్యోగ అవకాశాలు లేవు. విశాఖకు పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. పరిశ్రమలు తీసుకురావడం కాదు. ఉన్నవి కూడా వెళ్లిపోయే పరిస్థితి. పాలిచ్చే ఆవును వదులుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నాం. తన్నే దున్నపోతు వైసీపీ ప్రభుత్వం పాలిచ్చే ఆవు తెలుగుదేశం. ఇక్కడి నుంచి వైసీపీకి చెందిన మంత్రి బూడి ముత్యాలనాయుడిని గెలిపిస్తే.. ఉత్తరాంధ్రకు ఆయనేం చేశారు? ఐదేళ్లలో ఒక్క చోటైనా రోడ్డు వేశారా.. ఒక్క గుంత అయినా పూడ్చారా? వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి నిల్.. అవినీతి ఫుల్. ఇష్టమొచ్చినట్లు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. టీడీపీ –జనసేనను గెలిపించండి.. అభివృద్ధి ఏంటో చూపిస్తాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తా.. పనిచేసేవాళ్లనే ప్రోత్సహిస్తా. ప్రజల్లో ఉంటూ పనిచేసే వారిని వెతుక్కుంటూ వచ్చి నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని లోకేశ్ అన్నారు.

## 22న ఛలో సెక్రటేరియట్

### సీడబ్ల్యూసీ ఆహ్వాన సభ్యులు గిడుగు రుద్రరాజు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెల 22న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో యువజన సమస్యల మీద ఛలో సెక్రటేరియట్‌కు కాంగ్రెస్ పిలువునిచ్చింది. ఈ మేరకు మంగళవారం సీడబ్ల్యూసీ ఆహ్వానిత సభ్యులు గిడుగు రుద్రరాజు మీడియాకు తెలిపారు. 22న ఉదయం 10 గంటలకు ఆంధ్ర రత్న భవన్ నుంచి ఛలో సెక్రటేరియట్ ప్రారంభమవుతుందని తెలిపారు. పార్టీ సీనియర్లు, యువజన కాంగ్రెస్, పార్టీ అనుబంధ సంఘాలు పాల్గొంటాయన్నారు. 26న సాయంత్రం అనంతపురంలో జరిగే భారీ బహిరంగ సభలో మల్లిఖార్జున ఖర్గే ప్రసంగిస్తారని తెలిపారు. విశాఖ, గుంటూరు, జంగారెడ్డిగూడెంలలో బహిరంగ సభలు ఉంటాయని, కర్నాటక, తెలంగాణ సీఎంలు, ప్రియాంక గాంధీ బహిరంగ సభలలో ప్రసంగిస్తారని వెల్లడించారు. చివరిగా రాహుల్ గాంధీ సమక్షంలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. మార్చి చివరకల్లా ఈ షెడ్యూల్ పూర్తి చేసేలా సిద్ధం చేశామని గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డీఎస్సీ నోటిఫికేషన్



అమరావతి: ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుబట్టింది. అద్దంకి వాసి బొల్లా సురేష్, మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించటం సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు. ఎస్జీటీ అభ్యర్థులు తక్కువగా ఉన్న కారణంగానే బీఎడ్ అభ్యర్థులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వం తరవున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు వినిపించారు. అర్హత సాధించిన బీఎడ్ అభ్యర్థులు రెండేళ్ల బ్రిడ్జి కోర్స్ చేసిన తర్వాతే.. బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు? బ్రిడ్జి కోర్సుకి చట్టబద్ధత ఏముందని ఏజీని న్యాయస్థానం ప్రశ్నించింది. తక్షణమే నోటిఫికేషన్ నిలుపుదల చేస్తామంటూ ఉత్తర్వులిచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. ప్రభుత్వ వివరణ తీసుకొనేందుకు ఒక్కరోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్థించారు. ఫిబ్రవరి 23 నుంచి హాల్ టికెట్లు ఇచ్చే ప్రక్రియ కొనసాగనుందని పిటిషనర్ తరవు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. హాల్ టికెట్లు జారీ చేయకుండా ఉత్తర్వులు ఇస్తామని ధర్మాసనం తెలిపింది. అడ్వకేట్ జనరల్ అభ్యర్థన మేరకు తదుపరి విచారణను న్యాయస్థానం బుధవారానికి వాయిదా వేసింది.

# కుప్పంలో టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి

కుప్పం, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర కొనసాగుతోంది. మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం కొడతనపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వెంకటేష్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు.



చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గతేడాది అక్టోబరు 10న వెంకటేష్ గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.3 లక్షల చెక్కును అందజేశారు. పార్టీ తరవున వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంకటేష్ ముగ్గురు పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివించనున్నట్లు ప్రకటించారు.

**కుప్పంలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం :** పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారని భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా గుడిపల్లి గ్రామంలో అన్నా క్యాంటీన్ ను భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాడికి మూడుపూటలా అతి తక్కువ ఖర్చుతో కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో చంద్రబాబు అన్నా క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2018లో 364 క్యాంటీన్లను ఏర్పాటు చేశారని, ఒక్క రోజులో ఈ క్యాంటీన్లలో 2.25లక్షల మంది భోజనం చేసేవారని చెప్పారు. ఒక్క సంవత్సరంలో అన్నా క్యాంటీన్లలో 7.50కోట్ల మంది తమ ఆకలిని తీర్చుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూల్చేశారని, కుప్పం కుటుంబ సభ్యుల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో 3 అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామని, వీటితో కలిపి కుప్పం కుటుంబ సభ్యులకు మొత్తం 4 అన్నా క్యాంటీన్లు అందుబాటులో ఉంటాయన్నారు.



సూర్య
విజయవాడ
బుధవారం
21 ఫిబ్రవరి 2024





# ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ప్రధాన మంత్రి మోడీ ద్వారా జాతికి అంకితం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. ; రాబోయే 5 సంవత్సరాలలో భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ దశ విక్షిత్ భారత్ ప్రధానమంత్రి మోదీ వైపు ఒక ముఖ్యమైన ఎత్తుగడనూతన భారతదేశం భవిష్యత్ విద్యను విశ్వసిస్తుంది- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్, ఫిబ్రవరి 20, 2024; ఒక చారిత్రాత్మక తరుణంలో, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటిహెచ్) తన పరివర్తనాత్మక క్యాంపస్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేశారు. తెలంగాణ గవర్నర్ మరియు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి, బిఓజి, ఐఐటిహెచ్ ఛైర్మన్, సుజుకి హిరోషి (వెబెక్స్), అంబాసిడర్ ఎక్స్ట్రార్డినరీ మరియు భారతదేశానికి జపాన్ యొక్క ప్లినిపోటెన్షియరీ, సుజుకి (వెబెక్స్), సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జేఐసిఏ (జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ), ప్రొఫెసర్ బిఎస్ మూర్తి, ఐఐటిహెచ్ డైరెక్టర్, ఐఐటిహెచ్ , డీన్స్, ఫ్యాకల్టీ, స్టాఫ్ మరియు విద్యార్థులు. ఈ వేడుక సంవత్సరాల తరబడి ఖచ్చితమైన ప్రణాళిక, అత్యాధునిక నిర్మాణం మరియు స్థిరమైన వృద్ధికి నిబద్ధత యొక్క ముగింపుగా గుర్తించబడింది. అంతర్జాతీయ గెస్ట్ హౌస్, కన్వెన్షన్ సెంటర్, టెక్నాలజీ ఇంక్యుబేషన్ పార్క్, నాలెడ్జ్ సెంటర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కాంప్లెక్స్, స్టూడెంట్స్ హాస్టల్స్ మరియు వివిధ అకడమిక్ మరియు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్లు వంటి కీలకమైన భవనాలను అంకితం చేయడం జరిగింది, వీటి విలువ రూ. 1089 కోట్లు, క్యాంపస్ విద్యా నైపుణ్యానికి దీటుగా నిలుస్తున్నందున, ఈ చారిత్రాత్మక క్షణాన్ని నిర్వచించే సహకార స్ఫూర్తిని మరియు పురోగతి పట్ల నిబద్ధతను ప్రకాశింపజేసే విశిష్ట వ్యక్తుల మద్దతు,దేశానికి తిరిగి సహకారం అందించాలని విద్యార్థులను కోరుతూ డాక్టర్ తమిళసాయి సౌందరరాజన్ మాట్లాడుతూ, ఐఐటి హైదరాబాద్ సాంకేతికత మరియు ఆవిష్కరణలలో అత్యుత్తమ ఇంజనీరింగ్లో టాప్ 8 ర్యాంక్ మరియు ఎన్ఐఆర్ ఎఫ్ 2023 ద్వారా ఇన్నోవేషన్లో టాప్ 3 ర్యాంక్తో ప్రసిద్ధి చె చెందింది.

# రహదారులకు మహర్దశ

● ముఖ్యమంత్రి చొరవ ● ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి పచ్చజెండా ● రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియల వేగవంతం ● ఆర్ఆర్ఆర్లో యూటిలిటీస్ తరలింపు భారం భరిస్తామన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ● జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ ● హైదరాబాద్-విజయవాడ సిక్స్ లేన్, హైదరాబాద్-కల్వకుర్తి ఫోర్ లేన్‌కు అనుమతి ఇవ్వండి అంటూ విన్నపం ● ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షణ భాగం (చౌటుప్పల్- అమన్గల్- షాద్నగర్- సంగారెడ్డి- 182 కి.మీ) జాతీయ రహదారి ప్రకటనకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమైన తర్వాత ఆర్ఆర్ఆర్ దక్షణ భాగాన్నిజాతీయ రహదారిగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు కోరాలని ఎన్హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ అంశంతో పాటు తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణకు అనుమతి , పలు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్గ్రేడ్ చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులుగా విస్తరించాల్సిన రాష్ట్ర రహదారుల జాబితాను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి అందజేశారు. ఆయా రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అధికారిక నివాసంలో మంగళవారం మధ్యాహ్నం కలిశారు. సుమారు గంటన్నరపాటు కొనసాగిన భేటీలో రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, జాతీయ రహదారుల పనులకు సంబంధించిన వివిధ సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. తొలుత రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్తరన్ పార్ట్ చౌటుప్పల్-భువనగిరి-తుప్రాన్-సంగారెడ్డి-కంది పరిధిలో యూటిలిటీస్ (కరెంటు స్తంభాలు, భవనాల తదితరాలు) తొలగింపునకు సంబంధించి వ్యయం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిష్టంబనపై చర్చసాగింది. యూటిలిటిస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పది నెలల క్రితం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఏఐ) అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తెలపకపోవడంతో ఈ విషయంలో ప్రతిష్టంబన నెలకొంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరించేందుకు సమ్మతిస్తూ ఎన్హెచ్ఏఐకు లేఖ పంపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీ వద్ద ప్రస్తావించగా ఆయన ఈ అంశంపై ఎన్హెచ్ఏఐ అధికారులను ఆరా తీశారు. యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలిక పెట్టినదెవరంటూ అధికారులపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరిస్తే భవిష్యత్లో టోల్ ఆదాయంలో సగం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆర్ ఆర్ ఆర్కు సంబంధించి భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా, హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ ఐఎఫ్ (కన్స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధుల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంతడ్డికి సూచించారు. జాతీయ రహదారులుగా అప్గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి కోరిన రహదారుల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించడం జరిగింది. మరికల్- నారాయణపేట్- రామసముద్ర- 63 కి.మీ., పెద్దపల్లి-కాటారం-66 కి.మీ, పుల్లూర్-అలంపూర్-జటప్రోలు-పెంట్లవెల్లి-కొల్లాపూర్-లింగాల్-అచ ్చంపేట-డిండి-దేవరకొండ-మల్లేపల్లి-నల్గొండ-225 కి.మీ, వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం-110 కి.మీ., మన్నెగూడ-వికారాబాద్-తాండూర్-జహీరాబాద్-బీదర్-134 కి.మీ, కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం-165 కి.మీ, ఎర్రవెల్లి క్రాస్ రోడ్-గద్వాల-రాయచూర్-67 కి.మీ, జగిత్యాల-పెద్దపల్లి-కాల్వ శ్రీరాంపూర్- కిష్టంపేట- కల్వపల్లి- మోరంచపల్లి- రామప్ప దేవాలయం-జంగాలపల్లి-164 కి.మీ,సారపాక-ఏటూరునాగారం-3 కి.మీ,దుద్దెడ- కొమురవెల్లి-యాదగిరిగుట్ట-రాయగిరి క్రాస్రోడ్-63 కి.మీ, జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం-100 కి.మీ, సిరిసిల్ల- వేములవాడ-కోరుట్ల-65 కి.మీ, భూత్పూర్- నాగర్కర్నూల్- మన్ననూర్-మద్దిమడుగు (తెలంగాణ)- గంగలకుంట- సిరిగిరిపాడు- 166 కి.మీ, కరీంనగర్-రాయపట్నం-60 కి.మీ ఉన్నట్టు పేర్కొన్నారు.

# ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి కేసీఆర్..

● ఎవరిని కలవబోతున్నారనే దానిపై ఉత్కంఠ! ● ఈ వారంలోనే ఢిల్లీకి వెళ్లబోతున్న కేసీఆర్ ● బీజేపీతో పొత్తు పెట్టుకోబోతున్నారని ప్రచారం ● రెండు, మూడు రోజుల్లో పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఢిల్లీకి వెళ్తున్నారు. ఈ వారంలోనే ఆయన ఢిల్లీ టూర్ ఉంటుందని విశ్వసనీయంగా తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత కేసీఆర్ ఢిల్లీకి వెళ్తుండటం ఇదే తొలిసారి. తుంటి ఎముక విరిగిన తర్వాత కేసీఆర్ కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిప్పుడే ఆయన కోలుకుంటున్నారు. ఎవరి సాయం లేకుండా చేతికర్ర సాయంతో ఆయన నడవగలుగుతున్నారు. నల్గొండ బహిరంగ సభలో కూడా ఆయన పాల్గొన్నారు. మరోవైపు, రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీతో కేసీఆర్ పొత్తు పెట్టుకోబోతున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. రాజకీయ విశ్లేషకులు సైతం దీనిపై పలు రకాలుగా విశ్లేషణలు చేస్తున్నారు. ఈ సమయంలో కేసీఆర్ ఢిల్లీకి వెళ్తుండటంపై ఆసక్తి నెలకొంది. అయితే, ఢిల్లీ పర్యటనలో కేసీఆర్ ఎవరిని కలవబోతున్నారనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. పర్యటనకు సంబంధించిన అజెండాపై కూడా వివరాలు వెల్లడి కాలేదు. రెండు, మూడు రోజుల్లో కేసీఆర్ పర్యటనపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవచ్చనే ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్టు సమాచారం. ఇంకోవైపు, బీఆర్ఎస్ తో కలిసి పోటీ చేస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఆధిపత్యానికి చెక్ పెట్టొచ్చని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు.

# తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు మావే

## విజయసంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి బిఎల్ వర్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి , మేజర్ న్యూస్: దక్షిణ భారతదేశంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడమే గాక తెలంగాణలో17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడం, 400 ఎంపీ స్థానాలను గెలుచుకొని మోడీని మరోకసారి దేశ ప్రధాని చేయడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి బిఎల్ వర్మ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ తలపెట్టిన విజయసంకల్ప యాత్ర వికారాబాద్ జిల్లా, తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ లో సంకల్ప యాత్రను కేంద్రమంత్రి బిఎల్ వర్మ, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ బీజేపీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో మరోసారి 400 ఎంపి స్థానాలతో గెలుపొందుతుందని, నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలే మోడీని గెలిపిస్తాయన్నారు. తెలంగాణకు గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. పార్టీ బలోపేతం తెలంగాణలో 17 స్థానాలను కైవసం చేసుకోవడానికి ఈ యాత్రను చేపట్టడం జరిగిందని 10 రోజులపాటు ఈ సంకల్ప యాత్ర కొనసాగుతుందని అన్నారు.

**దుష్ప్రచారం చేసే వారిని చెప్పుతో కొట్టండి : బండి సంజయ్**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ,....శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినబీఆర్ఎస్ పార్టీతో పొత్తు ఎందుకు పెట్టుకుంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీఒంటరిగానే పోటీ చేస్తుందని చెప్పారు. బిఆర్ఎస్, బిజెపితో పొత్తు పెట్టుకోబోతున్నాయంటు కేసీఆర్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు డబ్బులను వెంటనే జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర స్పోక్ పర్సన్ రాణి రుదమ్ర రెడ్డి. పార్లమెంట్ ప్రభరి విష్ణు వర్ధన్ రెడ్డి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు యు.రమేష్ కుమార్, నరేష్ మహారాజ్, జంటుపల్లి వెంకట్, పటేల్ విజయ్ కుమార్, రజినీకాంత్, సాహూ శ్రీలత, బాలప్ప, అంతరం లలిత, శివకుమార్, వివిధ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకులాల పనితీరుపై సమీక్షించండి

● విద్యార్థుల ప్రాణాలను కాపాడండి ● విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు తీవ్రంగా కలచివేస్తున్నాయి ● మానసిక ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సిలర్ల సంఖ్యను పెంచండి ● ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత వైఖరిని వీడాలి ● బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :గురుకుల పాఠశాలల్లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు కలచివేస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై దృష్టి సారించి గురుకుల పాఠశాలల పనితీరుపై సమీక్షించి ఆడబిడ్డల ప్రాణఆలను కాపాడాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని సూచన చేశారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని బుర్కచెర్ల గ్రామంలో ఆస్మిత తల్లిని, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అదే పాఠశాలలో కొద్దికాలం క్రితం మరొక విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రెండు వారాల క్రితం భువనగిరి గురుకుల పాఠశాలలోనూ ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఇలా ఆడపిల్లల వరుస ఆత్మహత్యలు తనను కలచివేశాయని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో ఏం జరుగుతోందో అన్నదానిపై సమీక్ష చేయాలని చేతులు జోడించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఒత్తిడితో ఉన్నారా అన్నది కూడా ప్రభుత్వం ఆలోచించన చేయాలని సూచించారు. గురుకులాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది పిల్లలను చదివిపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వరుస సంఘటనల జరుగుతుంటే ఆందోళన కలిగిస్తుందని స్పష్టం చేశారు. ఆడపిల్లలు సున్నితంగా ఉంటారు కాబట్టి ఆత్మహత్య చేసుకునేంత స్థాయికి ఎందుకు ఒత్తిడి చేస్తున్నారు ? సిలబస్ బాగలేదా ? కౌన్సిలర్ల సంఖ్య తక్కువగా ఉందా ? మరే సౌకర్యాల కొరత ఉందా ? సమయానికి నాణ్యమైన ఆహారం అందుతుందా ? వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరు కాబట్టి సమీక్ష చేయడానికి స్వయంగా ముఖ్యమంత్రియే చొరవ తీసుకోవాలని సూచించారు. పరీక్షల సమయం విద్యార్థుల మానసిక ఒత్తిడిని తొలగించే విధంగా కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మార్కులు, ర్యాంకులు అంటూ ఒత్తిడి చేయవద్దని కోరారు. అయితే, విద్యార్థినుల ఆత్మహత్యల సంఘటనల్లో దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆక్షేపించారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడి

# కెమెరా ముందు ఉద్యోగి కంటతడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పని పూర్తికావాలంటే పైసలు ముట్టజెప్పాల్సిందేనంటూ హూంకరించిన ఆ ఉద్యోగిని ఇప్పుడు కెమెరా ముందే కంటతడి పెట్టింది. కరాఖండీగా వసూలు చేసిన సొమ్మును లెక్కపెట్టిన చేతులతోనే ప్రస్తుతం ఊచలు లెక్కబెడుతోంది. హైదరాబాద్ లోని ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసులో రూ. 84 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగ జ్యోతి.. కెమెరా ముందు కన్నీరు పెడుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పక్కాగా ప్లాన్ చేసి జ్యోతిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆమెను అరెస్టు చేశారు. మంగళవారం ఆమెను కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న జగ జ్యోతిపై ఓ వ్యక్తి ఏసీబీకి ఫిర్యాదు చేశారు. జగ జ్యోతి లంచం డిమాండ్ చేస్తోందని కంప్లైంట్ చేయడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఆమెను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు ప్లాన్ చేశారు. రసాయనాలలో ముంచిన నోట్లను బాధితుడికి అందించి, వాటిని లంచంగా జ్యోతికి ఇవ్వాలని సూచించారు. అధికారులు చెప్పినట్లుగానే బాధితుడు వాటిని తీసుకెళ్లి జగ జ్యోతికి అందించాడు.

# రేపటి దేశ భవిష్యత్తు మోడీనే

● మోడీతో భారతీయులకు విలువ పెరిగింది ● దేశానికి ఆదర్శం యువత ● ఐటిలో మేటి మనం ● విద్యార్థులు సమాజానికి కరదీపికలుగా ఉండాలి ● ఈటల రాజేందర్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశ భవిష్యత్తు మోడీనే అని, మోడీతో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ పెరిగిందని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ కూకట్ పల్లిలోని వివేకానంద డిగ్రీ కాలేజీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న కల్చరల్ ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ చిన్నపిల్లలు అయినా మీరు చిచ్చరపిడుగులు అని మీ ఎదుగుదలలో మీ కుటుంబం దానితో దేశాభివృద్ధి దాగివుందన్నారు. ఒకప్పుడు భారత్ థర్డ్ వరల్డ్ కంట్రీ కానీ మోడీ ప్రధాని అయ్యాక పరిస్థితి మారిందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11 వ స్థానం నుండి 5 వ స్థానానికి మన ఆర్థిక వ్యవస్థ ఎదిగిందన్నారు. ప్రపంచంలో యువశక్తి ఎక్కువ ఉన్న దేశం మనదని, క్వాలిటీ యూత్ మనదగ్గరే ఉందన్నారు. ప్రపంచంలో సాఫ్ట్వేర్ దిగ్గజాలు అంతా మనదేశం వారేనన్నారు.రేపటి భవిష్యత్తు భారత్ దే అని మోదీ పదే పదే చెప్తున్నారని, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి మన పిల్లలను తిరిగి తీసుకువచ్చిన నాయకుడు మోదీ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఎన్ని ఎయిమ్స్, ఐఐటీలు ఉన్నాయో వాటిని డబుల్ చేసుకున్నామన్నారు. ఐటీ లో మేటీ మనం మేడ్ ఇన్ ఇండియా నినాదం కాదు మన విధానం అయ్యిందన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఎదుగుదలలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలోకెల్లా భారత్ ను గొప్పగా నిలబెట్టే సత్తా విద్యార్థుల చేతిలో ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు.కరోనా కష్టకాలంలో ధైర్యాన్ని అందించిన వ్యక్తి నరేంద్ర మోదీ అని, ప్రపంచానికి వాక్సిన్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా నేను భారతీయున్ని అని గల్లా ఎగురవేసి చెప్పుకునే స్థాయికి తీసుకువచ్చారన్నారు. సెల్ ఫోన్ కన్జమ్షన్ డిస్ట్రక్షన్ రెండింటికీ ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని మంచి చెడు తెలుసుకొని, మంచిని ఎంచుకోండని సూచించారు. సమాజానికి కరదీపికలుగా ఉండండి అని విద్యార్థులకు ఈటల రాజేందర్ దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ నరేష్ కొరడాల మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహను పెంచే విధంగా శిక్షణ ఇచ్చి భారతదేశానికి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ కళాశాల ప్రత్యేకత అన్నారు.

# మద్దతు ధరపై మాట తప్పిన కేంద్రం

● పంజాబ్ రైతుల పోరాటానికి సంఘీభావం తెలుపుతున్నాం ● అన్నదాతను దోచుకుంటున్న దళారులు, వ్యాపారులు ● వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తారా ● కేంద్ర సర్కారు కుట్రలను సహించం ● జస్టిస్ చంద్రకుమార్ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం రైతు పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ రైతుల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఓర్సు ఇంద్రసేన రైతు సంక్షేమ సమితి అధ్యక్షులు అధ్యక్షత వహించారు. జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి గతంలో తమ మేనిఫెస్టోలో కనీస మద్దతు ధర ఇస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు 10 ఏళ్ళు అధికారంలో ఉన్న బిజెపి రైతుల కష్టా, నష్టాలను పట్టించుకోకుండా రైతుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా రైతుల ఉద్యమాన్ని అణచడానికి క్రూరమైన శబ్దాలను ప్రయోగిస్తూ ఉన్నారన్నారు. రోడ్లమీద మొలలు నాటి శత్రు దేశ సైనికులను చూసినట్లు రైతుల పట్ల వ్యవహరిస్తున్నారన్నారు. గత పది ఏళ్లలో దాదాపు 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. రైతు పంటలు మార్కెట్ కు తెచ్చినప్పుడు దళారులు, వ్యాపారస్తులు ధరలు తగ్గించి రైతులను దోచుకుంటున్నారని జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు .మళ్ళీ ధరలు పెంచి సామాన్య ప్రజలకు ఎక్కువ ధరలకు ఇస్తున్నారని, ఈ దోపిడీని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించడాన్ని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో నైనాల గోవర్ధన్, జలసాధన సమితి కన్వీనర్ గురజాల రవీందర్, కన్జ్యూమర్ ఫోరం అధ్యక్షులు అంబు రాథోడ్, తెలంగాణ సమైక్య కన్వీనర్ కరుణాకర్ దేశాయి, ఓట్ నీడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సొగరా బేగం, ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి, బీసీ ఉద్యమ నాయకులు జనార్ధన్, జాగో తెలంగాణ నాయకుడు పృథ్వీరాజ్, కూనపరెడ్డి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కామేశ్వరరావు, ఖలీఫా పర్వీన్, శకుంతల రెడ్డి, రఫీ, సినిమా డైరెక్టర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 563 కాదు, 1600 పోస్టులు భర్తీ చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం గ్రూప్-1 పోస్టులు 563 భర్తీ చేస్తున్నట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రూప్-1 పోస్టులు 563 కాదు - 1600 కు పైగా పోస్టులు వస్తాయని జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటిలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 డి.ఎస్.పి ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలిస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్- 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి.రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలు ఏర్పడిన తర్వాత జిల్లా స్థాయి పోస్టులు పెరగకపోవడం ఏమిటి? తర్వాత కొత్త పోస్టులు ప్రకటించి మంజూరు చేయాలి. కొత్త పోస్టులు మంజూరు చేయకపోతే కొత్త జిల్లా ఏర్పాటు వలన ప్రయోజనం ఏమిటి? ప్రస్తుతం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినది ఏమనగా కొందరు ఉన్నత అధికారులు, ఉద్యోగ సంఘాల ఒత్తిడికి లొంగి డైరెక్ట్ రికట్మెంట్ పోస్టులను ప్రమోషన్లు ఇచ్చి ఈ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రూప్-1 సర్వీస్ కింద 563 పోస్టులు ప్రకటించారు. డైరెక్ట్ రికట్మెంట్ కోట పోస్టులు కరెక్టుగా లెక్కిస్తే 1600 పైగా వస్తాయి.

అలాగే గ్రూప్-2 సర్వీస్ కింద 783 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. వీటిని కూడా కరెక్టు గా లెక్కిస్తే రెండు వేలకు పైగా వస్తాయి. ఒకసారి తమరు జోక్యం చేసుకుని డైరెక్ట్ రికట్ మెంట్ కోటా పోస్టులను కరెక్టుగా లెక్కించి భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఒకే దఫా గ్రూప్ 1-2-3-4 మరియు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సెలెక్ట్ అవుతారు. అన్ని రకాల 6 -7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు. మిగతా 5 -6 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి. ఎందుకంటే వెయిటింగ్ లిస్టు పద్ధతి లేదు. ఆప్షన్ పద్ధతి లేదు. అందుకే ఆప్షన్ పద్ధతి మరియు వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుంది. పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయి. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతారు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృథా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉదాహరణకు జిల్లా బీసీ అధికారులు ఐదు పోస్టులు ప్రకటించగా 23 కొత్త జిల్లాల వచ్చాయి

ఈ పది సంవత్సరాల కాలంలో మరో 30 మంది రిటైర్ అయ్యే అయ్యారు మొత్తం 43 పోస్టులకు ఇప్పుడు ప్రకటించి నోటిఫికేషన్లు ఐదు పోస్టులు మాత్రం ప్రకటించారు అన్యాయం జరిగినట్లు ఓపెన్ గా కనిపిస్తుంది ప్రతి శాఖలో ఇలాగే డైరెక్ట్ రికట్మెంట్ కోటకు అన్యాయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. ఉదాహరణకు జిల్లా బీసీ అధికారులు ఐదు పోస్టులు ప్రకటించగా 23 కొత్త జిల్లాల వచ్చాయి. ఈ పది సంవత్సరాల కాలంలో మరో 30 మంది రిటైర్ అయ్యే అయ్యారు. మొత్తం 43 పోస్టులకు ఇప్పుడు ప్రకటించి నోటిఫికేషన్లు 5 పోస్టులు మాత్రం ప్రకటించారు. అన్యాయం జరిగినట్లు ఓపెన్ గా కనిపిస్తుంది. ప్రతి శాఖలో ఇలాగే డైరెక్ట్ రికట్మెంట్ కోటకు అన్యాయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

బయట హెూటళ్ళ లోనో లేక రోడ్డు ప్రక్కన వున్న బండి కొట్టు వాళ్ళ దగ్గరనో నీరు త్రాగడం వల్ల అవి పొరపాటున కలుషితమై వుంటే మాత్రం కోరికోరి సీజనల్ వ్యాధులను మనం కొని తెచ్చుకున్నట్లే. ఎందుకంటే కలుషితమైన నీరు సేవనం వలన మానవాళి విలువైన ప్రాణాలకు సైతం పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఎల్లవేళలా పొంచి ఉంటుంది. ముఖ్యంగా కలుషితమైన నీరు తీసుకోవడం మూలాన మానవాళి అతిసార, న్యూమోనియా, చికెన్ పాక్స్ వంటి వ్యాధుల బారినపడి అనేక రకాల ఇబ్బందులకు, ఇక్కట్లకు, అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారు అనే మాట సత్య దూరం కాదు. అయితే మాన వాళి ఇలాంటి సీజనల్ వ్యాధుల బారిన పడి అనవసరమైన ఇబ్బందులపాలు కాకుండా ఉండాలంటే మాత్రం కాచి వడబోసి చల్లార్చిన నీరే ప్రజలకు శ్రీరామరక్ష వంటిది. అంతేకాదు మనం బయటకు ఎక్కడికి వెళ్లిన మన గృహం నుంచే స్వచ్ఛమైన ఫిల్టర్ అయిన బాటిల్ నీళ్లను తీసుకెళ్లడం ఎంతైనా ఆరోగ్యకరమైన విషయం. ఎందుకంటే ' చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా ' ముందు జాగ్రత్తగా మనం మంచి పరిశుభ్రమైన నీరును ఎప్పుడు అందుబాటులో పెట్టుకుంటే అది మన ఇంటికి ఒంటికి ఎంతో మంచిది.అంతేగాకుండా కలుషితమైన నీరు సేవించడం అనేది మనల్ని ఎంతటి ప్రమాదకరస్థితిలోకి నెట్టివేస్తుంది అంటే డయేరియా వంటి వ్యాధులు సంక్రమించి ఒక్కొక్కసారి

## కలుషిత నీటితో తస్మాత్ జాగ్రత్త!

వాంతులు, విరేచనాలు సైతం సంభవించి మానవాళి వున్న ఫలంగా ప్రమాదపు టంచుల్లోకి వెళ్లడమే కాదు ఒక్కొక్కసారి మన కాలం కర్మం సరిగాలేకపోతే మరణాలు సైతం సంభవిస్తూ వుంటాయి. కాబట్టి నిత్యం మనం స్వచ్ఛమైన నీరు త్రాగడం వంటి ఓ మంచి చిట్కా ను పాటించడం వలన మన ఆరోగ్యం మరో పది కాలాల పాటు వర్ధిల్లడం తో పాటు మనకు ఎలాంటి అనారోగ్యకరమైన సమస్యలు తలెత్తకుండా మన జీవితాలు సాఫీగా సాగెందుకు ఎంతగానో ఆ స్వచ్ఛమైన నీళ్లు దోహదం చేస్తాయి అనే మాట సత్య దూరం కాదు. అన్నింటికి మించి మనం బయట దొరికే చిరుతిండ్ల మూలాన ఎక్కువగా చేటు తెస్తున్నది మాత్రం పానీపూరి కోసం వాడుతున్న నీరు కలుషితం అవుతుండటమే. ఈ విషయంలో మాత్రం ప్రజలు అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించి వీలయినంత వరకు రోడ్ల ప్రక్కన బండ్లలో దొరికే చిరుతిండ్లకు దూరంగా ఉండటమే మనకు ఎంతో సురక్షితం.

ఏదిఏమైన తెలిసో తెలియకో బయటకు వెళ్ళినప్పుడు కలుషితమైన నీరు సేవించడం వలన అది మన ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపి మనకు ఎనలేని హాని చేకూర్చవచ్చు. ఒక్కొక్కసారి అది మనపై దీర్ఘకాలికంగా కూడా చాలా తీవ్ర స్థాయిలో ప్రభావం చూపి మొదటికే మోసం చేకూర్చవచ్చు. ఏమైనా ' ఆరోగ్యమే మహాభాగ్యం ' అని మన పెద్దలు సెలవు ఇచ్చినట్లుగా మన ఆరోగ్యాన్ని పదికాలల పాటు కాపాడుకోవడం అనేది మన చేతుల్లోనే వుంది. అలాకాకుండా విచ్చలవిడిగా బయట హెూటళ్ళలోనో, మరే ఇతర ప్రాంతాలలోనో దొరికే నీటిని త్రాగితే మాత్రం చేజేతులారా మన ఆరోగ్యాన్ని భ్రష్టు పట్టించుకున్న వారమవుతాము,అదోగతి పాలు అయ్యే దారుణ పరిస్థితిని కల్పించుకుంటాము. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మనం ఎల్లవేళలా స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, కాచి వడబోసిన నీటిని సేవిస్తే మాత్రం మనం ఓ మంచి ఆరోగ్యవంతులుగా, ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా అత్యంత సురక్షితంగా సుదీర్ఘకాలం పాటు మన జీవిత నౌకను అత్యంత దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లిన వారమవుతాము. కలుషితమైన నీటికి గుడ్ బై చెబుదాం!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## మహిళా విశ్వవిద్యాలయంకు బతుకమ్మ పేరు పెట్టాలి

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిచ్చి వారిని తగు రీతిగా గౌరవం ఇస్తున్నారు ఇందుకు నిదర్శనం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఇది చాలా గొప్ప నిర్ణయం మహిళా సాధికారత సాధనలో భాగంగా రవీంద్రనాథ్‌ఠాగూర్ సూచన మేరకు మహిళల విద్య కోసం ప్రత్యేకంగా 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనంలోని బాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించినారు తర్వాత 1950లో కోఠిలోని ప్రస్తుత భవనములోనికి మార్చినారు. 1803లో కోఠిలో నిర్మించిన బ్రిటిష్ రెసిడెన్సీ అంతర్భాగంగా ఈ కాలేజీని నడిపినారు.220 ఏండ్ల నాటి బ్రిటిష్ రెసిడెన్సీ భవనం ఈ విశ్వవిద్యాలయానికి ప్రధాన ఆకర్షణ. గత ప్రభుత్వం ఈ కాలేజీని రాష్ట్రంలో తొలి తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చినది.మహిళల కోసం ఉన్న కాలేజీని విశ్వవిద్యాలయంగా మార్చడం హర్షించ దగిన విషయం. తెలంగాణలో మహిళలు బతుకమ్మను పూలతో అలంకరించి ప్రకృతిని ఆరాధించే పండుగ. తెలంగాణ ప్రకృతితో ముడిపడిన ప్రాంతం ఇది ప్రపంచంలో ఏక్కడ కూడా లేదు. ఇది కేవలం మహిళల ఆడుకునే ప్రత్యేకమైన పండుగ మరియు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆనందదాయకముగా జరుపుకుంటారు. తెలంగాణలో ఆడపిల్లను ముద్దుగా బతుకమ్మ అని కూడా పిలుస్తుంటారుఈ విశ్వవిద్యాలయం కేవలం మహిళల కోసమే నిర్వహిస్తున్నందున తెలంగాణ బతుకమ్మ మహిళ విశ్వవిద్యాలయంగా నామకరణం చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఏ సంస్థకు ఏ భవనానికి కూడా ఇంతవరకు బతుకమ్మ పేరు పెట్టలేదు. బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం గావించుటకు విద్యావేత్తలు మేధావులు ప్రజాప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థలు తోడ్పడతారని కోరుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుకూలంగా వెనువెంటనే తగిన ఆదేశాలు జారీ చేస్తారని ఆశిస్తున్నాను

**దండంరాజు రాంచందర్ రావు 9849592958**

# తెలుగుకు పునర్వైభవం తేవాలి

- తెలుగుకు పట్టిన తెగులును వదిలించాలి
- ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యం
- 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ప్రశంసలందుకున్న తెలుగు కనుమరుగవుతోంది
- కాలహరణ హేతువంటూ, బావి పొరులను బానిసలుగా చేస్తున్న వైనం
- సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష.

**రామ కిష్టయ్య సంగభట్ల**
**9440595494**

జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతోంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది.. ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. వెనుజులకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి భారతదేశం గుండా ప్రయాణిస్తూ, తెలుగు భాషలోని పదాలు ఇటాలియన్ భాష వలె అజంతాలు (అచ్చు చివరన కలిగి) గా ఉండటం గమనించి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టీ పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు ... ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదువుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. తెలుగు భాషను 2008 అక్టోబరు 31న భారత ప్రభుత్వం ప్రాచీన భాషగా గుర్తించింది. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణా, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దు కుంటోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. తెలుగు భాషాభిమానులు ప్రపంచ వ్యాప్తంగా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఇదైనా పాలకులకు గుణ-పాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు " తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాలి. మారిషస్ లో తెలుగు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల నిర్వహణబీ ఆస్ట్రేలియా ప్రభుత్వం అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలుగుతున్నది. అమెరికాలో తెలుగు వారి కోసం బ్యాలెట్లపై ఇటీవలే తెలుగులో ముద్రించడం వంటి అంశాలను గమనించాలి.

పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరి పోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవను, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి సి. పి. బ్రౌన్ అందించిన సేవలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు... గొప్పలను నిలబెట్టుకోవడమే గొప్ప.



## నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

# ఎన్నికల శంఖారావం పూరించిన బిజెపి

- విజయసంకల్పం పేరిట రథ యాత్రలు
- ప్రజా సంగ్రామ యాత్ర స్ఫూర్తితో ప్రజల్లోకి బిజెపి
- ఛార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలతో ఆరంభం
- గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా హిందూకార్డు మళ్లీ ప్రయోగం
- కేంద్ర మంత్రులు, జాతీయ స్థాయి నేతలు పాల్గొని యాత్రలు ప్రారంభం
- ఎవరితో పొత్తు ఉండదని తేల్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో - 9391618181**

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందుగానే భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి విజయ సంకల్ప యాత్రను ప్రారంభించారు. మరోవైపు రంగారెడ్డి జిల్లా లోని తాండూర్ నుంచి ప్రారంభమైన విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లు హాజరై రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు అవకాశాలపై పార్టీ శ్రేణులను సమయత్వం చేస్తూ ప్రజలకు దగ్గర అయ్యేందుకు విజయ సంకల్ప యాత్ర పేరుతో ప్రజల ముందుకు వెళ్తున్నారు. అదిలాబాదులో నిర్వహించిన విజయ్ సంకల్ప యాత్రను బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ప్రారంభించారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణలో బీజేపీ సైతం ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. తమకు తొలి నుంచీ కలిసొచ్చే హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసేందుకు బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో... ఈసారి లోక్ సభ ఎన్నికలపై ప్రత్యేకంగా కమలం పార్టీ దృష్టి సారించింది. కొత్త సీట్ల సంగతి ఎలా ఉన్నా గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా హిందూకార్డును ప్రయోగిస్తోంది. ఎన్నికలు వచ్చాయంటే హిందూఓట్లకు ఎరవేయడంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుంది. గతంలో ఆపార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన అద్వానీ దేశవ్యాప్తంగా రథయాత్ర చేపట్టి.. తొలిసారి ఆ పార్టీని ఢిల్లీ గద్దెనెక్కించారు. ఇప్పుడు తెలంగాణ లోనూ కమలం పార్టీ అదే ఫార్ములా ప్రయోగిస్తోంది. ఈనెల 20 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. నేడు చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయం లో ప్రచార వాహనాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించనున్నారు. 5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్‌లలో జరిగే ఈ రథయాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు. ఎంపీ సీట్లపై కన్ను కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంపై కన్నేసిన బీజేపీ...దేశవ్యాప్తంగా ఎంపీసీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పైగా ఎన్డీఏ 400 సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ కేంద్ర అధినాయకత్వం రాష్ట్ర నేతలను ఆదేశించింది. అందులో భాగంగానే విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది. ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ దేవాలయం వద్ద జరిగి ప్రచార రథాల పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు ఎంపీలు హాజరయ్యారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా భారతీయ జనతా పార్టీ క్లస్టర్ల విభజన వారిగా విభజించారు.

హైదరాబాద్ మినహాయించి 16 ఎంపీ స్థానాలను ఐదు క్లస్టర్లుగా రాష్ట్రాన్ని విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ స్థానాలు ఉండనున్నాయి. ఈ ఐదు క్లస్టర్లకు తెలం గాణ లోని చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు. (భాగ్యలక్ష్మీ క్లస్టర్) ఈ కస్టర్ పరిధిలో మూడు ఎంపీ సెగ్మెంట్లు రానున్నారు. రేపు భువనగిరిలో ప్రారంభం కానున్న రథయాత్ర 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్ లోయాత్ర ము-గియనుంది.

(కొమురం భీం క్లస్టర్) ఈక్లస్టర్ పరిధిలోనూ రేపే యాత్ర ప్రారంభంకానుంది. ఆదిలాబాద్ జిల్లాలోని ముథోల్‌లోమొదలు కానుంది. ఈ కార్యక్రమానికి అస్సోం సీఎం హిమంతబిశ్వ శర్మ హాజ రుకానున్నారు. ఈ యాత్ర సైతం 21 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సాగి నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ముగుస్తుంది.

(రాజరాజేశ్వరి క్లస్టర్) వికారాబాద్ జిల్లా తాండూరులో రేపు ఈ రథయాత్రను గోవా సీఎం ప్రమోద్ సావంత్ ప్రారంభించనున్నారు. 4 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలో ని 28 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కరీంనగర్‌లో యాత్ర ముగియనుంది.(కృష్ణమ్మ క్లస్టర్) నారాయణపేట జిల్లా మక్తల్‌లో రేపు ప్రారంభం కానున్న రథయాత్ర 3 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగి నల్లగొండలో ముగుస్తుంది.

(కాకతీయ%--%భద్రకాళి యాత్ర) ఇది ఈ నెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 3 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ములుగులో ముగుస్తుంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లకు స్వతంత్రంగా పోటీ చేస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయి డీలపడ్డ భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బిజెపితో పొత్తు ఉంటుందన్న సంకేతంతో మీడియాలో మాట్లాడగా ఆ మీడియా ప్రకటనను పటాపంచలు చేస్తూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్ చేస్తూ బిజెపితో ఎవరైనా పొత్తు విషయం ప్రస్తావిస్తే చెప్పుతో కొట్టాలని విజయ సంకల్ప యాత్ర సందర్భంగా ప్రకటన చేయడంతో రాజకీయ వర్గాల్లో సంచలనం లేపింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టే విధంగా భారతీ-య జనతా పార్టీ గత ప్రభుత్వం తప్పు చేస్తే కేసులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ పార్టీని డైలామాలో పడవేసే విధంగా స్టేట్మెంట్లు ఇవ్వడం రాజకీయ వర్గాల్లో తాజా చర్చకు దారి తీసింది. మరోవైపు అయోధ్య రామ మందిరం పునర్ ప్రతిష్టాపన సందర్భంగా చేసిన ప్రచారాన్ని తమ వైపు తిప్పుకుంటేనే బిజెపి నేతలు ఆర్ఎస్-ఎస్, సంఘ్ పరివార్, బీజేవైఎం, ఎబివిపి లతోపాటు సుశిక్షితులైన బిజెపి కార్యకర్తలను ఇప్పటికే అయోధ్యకు దర్శనం నిమిత్తం పంపించారు. అదే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు సింగిల్ గానే తెలంగాణలో పార్లమెంటు సీట్లు సాధిస్తామన్న ఉత్సాహంతో ఉన్నారు. బిజెపి ఎన్ని సీట్లు సాధిస్తుందన్న విషయం తేలాలంటే మరికొన్ని నెలలు ఆగాల్సిందే.



# న్యాయం జరిగే విషయంలో ఎడతెగని, తీవ్ర జాప్యం ఎందుకో

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసిన ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ముల మధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ పొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, పరస్పర దాడులు చేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీస్ స్టేషన్ కు, కోర్టు కు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వ సాధారణ విషయంగా మారిపోవడం ఈ సమాజానికి సంబందించి ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెందాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశ తో, దుర్బుద్ధి తో తమకు వచ్చే ఆస్తులు చాలక తన సొంత అన్నదమ్ముల, తోబుట్టువుల ఆస్తులను కూడా దొడ్డి దారిలో కాజేయాలని చూస్తుండటం, హస్తగతం చేసుకోవాలని ప్రయత్నం చేయడం అందుకోసం ఎలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడటానికి కూడా వెనుకంజ వేయకపోవడం వంటి అనైతిక పోకడల మూలాన ఆస్తుల వ్యవహారాలు ముదిరి పాకాన పడి ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటూ, దుమ్మెత్తి పోసుకుంటూ అంతిమంగా న్యాయం కోసం ఏ పోలీస్ స్టేషన్ లేదా న్యాయ వ్యవస్థ గడపనో తొక్కడం వంటి చర్యలు అనేకం ప్రస్తుతం మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట పచ్చి యధార్థం. అయితే ఎక్కువ భాగం ఇలాంటి కేసులలో తమ తల్లిదండ్రులను నయనో భయానో లొంగదీసుకొని, లేదా వారిని పక్క ద్రోవ పట్టించి ఉమ్మడి కుటుంబం లోని కొంతమంది నయవంచకుల వంటి అన్నదమ్ములు తమ సొంత అన్న లేదా తమ్ముడి ఆస్తులను చట్టంలోని లొసుగులను ఆదారంగా చేసుకొని ఆస్తులను అప్పనంగా కొట్టేసేందుకు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నుతుండటం, అందుకోసం నీతి,నియమాలకు సైతం తిలోదకాలు ఇచ్చి, నానాగడ్డి తినే డబ్బు వ్యామోహం మెండుగా గల లాయర్ల ను ఆసరాగా పెట్టుకొని మరీ అందరికి చెందాల్సిన ఆస్తులు తమకే చెందేలా ఆస్తులను తమ పేరిట దొంగ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు అంటే నేటి సమాజంలో ఎలాంటి అత్యంత దురదృష్టకరమైన,ఆందోళనకరమైన పరిస్థితులు పొడచూపుతున్నాయో మనకు బాగా విశదమవుతున్నది, తేటతెల్లమవుతున్నది.అందుకోసం మోసపురితమైభ, దగాకోరు పంథా లో తల్లిదండ్రుల నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాల పై సంతకాలు తీసుకోని తమకు చెందని ఆస్తులను కూడా కొంతమంది రిజిస్ట్రేషన్ ఆఫీసు అధికారులను, అక్కడ పనిచేసే సిబ్బందిని మభ్యపెట్టి వారికి కాసుల ఆశ చూపి తమ పేర లిఖించుకొని అన్ లైన్ చేసుకుంటున్నారు అంటే మన వ్యవస్థ ఎంతగా భ్రష్టు పట్టిందో, ఏ స్థాయిలో దిగజారిపోయిందో మనం ఇట్టే ఊహించవచ్చు.

ఏదిఏమైన ఇప్పటికయినా ఉమ్మడి కుటుంబంలోని సభ్యులు తమ ఆస్తుల విషయంలో నిద్రాణావస్థ నుంచి మేల్కొని తమ ఆస్తులు మరొకరి పాలు కాకుండా, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, ఒకవేళ తమకు అన్యాయం జరిగిన త్వరితగతిన తమ తల్లిదండ్రులను సంప్రదించి జరిగిన దారుణ మోసాన్ని వారికి బట్టబయలు చేసి వారిని ఎంఆర్‌ఓ వంటి ఆఫీసర్ల వద్దకు వద్దకు తీసుకెళ్లి తక్షణమే వారు దొడ్డి దారిన రిజిస్ట్రేషన్ చేసిన భూమిని బ్లాక్ చేయించే విషయంపై అవగాహన పెంచుకొని తమ విలువైన ఆస్తులను అత్యంత సురక్షితంగా కాపాడుకోవాలి. ఏమైనా ఓకే కుటుంబంలోని అన్నదమ్ములలో ఎవరు మంచి బుద్ధి కలవారో, ఎవరు చెడు బుద్ధి కలవారో తెలుసుకోవడం చాలా దుర్లభంగా,సంక్లిష్టం గా మారిన నేటి సమాజంలో పొడచూపుతున్న దయనీయ పరిస్థితుల్లో నిరంతరం అప్రమత్తత అనే ఆయుధాన్ని మనమంతా కలిగి ఉండటం సర్వదా శ్రేయస్కారం. ఇందులో ఎలాంటి సందేహానికి తావు లేదు. కాబట్టి ఉమ్మడి ఆస్తుల పరిరక్షణే ప్రదాన ధ్యేయంగా ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు భావించి తదనుగుణంగా తమ గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తించకపోతే మాత్రం ' చేతులు కాలిన ఆకులు పట్టుకున్న చందాన' మీ అమూల్యమైన జీవితాలు అదోగతి పాలు కావడం తథ్యం.అలా ఎట్టి పరిస్థితుల్లో జరుగకుండా ముందే జ్ఞానోదయం పొందితే మీ విలువైన ఆస్తులు మీ సురక్షితమైన హస్తాలలోనే నిర్లిప్తమై వుంటాయి అనే మాట సత్య దూరం కాదు.

**- బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**



## ఎంపీ వద్దిరాజు రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాజ్యసభ ఎన్నికల్లో వద్దిరాజు రవి చంద్ర తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తమ పార్టీ అభ్యర్థిగా రవిచంద్రను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ గా ఉన్న డాక్టర్ బండా ప్రకాష్ రాజ్యసభ సభ్యత్వాన్ని రాజీనామా చేయడంతో 2022లో వచ్చిన ఉప ఎన్నికల్లో రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాజ్యసభ ఎన్నికల్లో ఉపసంహరణల అంకం ముగియడం, మూడు ఖాళీలకు ముగ్గురు మాత్రమే నామినేషన్స్ దాఖలు చేయడం వద్దిరాజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి, అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యుల నుంచి రవిచంద్ర స్వీకరించారు.వద్దిరాజు మరో ఆరేళ్లు 2030వరకు రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతారు.రవిచంద్ర అసెంబ్లీలో ఎమ్మెల్సీలు తాతా మధు,శేరీ సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,తన కుటుంబ సభ్యులతో సమక్షంలో ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట ధర్మపత్ని విజయలక్ష్మీ,ఆయన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్-ఇందిరమ్మ, తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, కూతురు డాక్టర్ గంగాభవాని, సాయి నిఖిల్ చంద్ర, నాగరాజు-అర్చిత,ప్రీతమ్, అల్లుడు బొరిగం విజయ్ తదితరులు ఉన్నారు.అసెంబ్లీ ఆవరణలో ఎంపీ వద్దిరాజును కలిసి ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్, ప్రముఖ న్యాయవాదులు సోమ భరత్ కుమార్,ఊసా రఘు, చెరుకూరి శేషగిరిరావు,కొండా దేవయ్య, ఆకుల గాంధీ, పురుషోత్తం రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్ము అభివృద్ధి కోసమే
# ఆర్టికల్ 370 రద్దు

- వారసత్వ రాజకీయాల వల్లే ఈ ప్రాంతంలో వెనుక బాటు
- వంశపారంపర్య రాజకీయాల భారాన్ని ఇక మోయాల్సిన పనిలేదు
- బసోహ్లి ప్రాంతానికి చెందిన స్వయం సహాయక బృందం అధినేత కీర్తిపై ప్రశంసలు
- కోటి మంది మహిళల్ని లక్షాధికారులను చేసేందుకు లఖపతి దీదీ కార్యక్రమం
- ఆర్టికల్ 370పై యామీ గౌతమ్ సినిమాపై ప్రశంసలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు
- జమ్మూ పర్యటనలో ప్రధాని మోడీ



జమ్మూ: మంగళవారం జమ్మూలో ప జమ్మూలో 30,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సంభాషించారు. ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతం దశాబ్దాలుగా వంశపారంపర్య రాజకీయాల భారాన్ని మోయాల్సి వచ్చిందని ప్రతిపక్షాలపై మండిపడ్డారు.అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. కతువా జిల్లాలోని బసోహ్లి ప్రాంతానికి చెందిన స్వయం సహాయక బృందం అధినేత కీర్తిని ప్రధానమంత్రి జీవనోపాధి పథకం కింద రుణ పథకాన్ని ఉపయోగించుకోవాలని మరియు గ్రామీణ మహిళల విజయానికి సహకరించాలని ప్రోత్సహించారు.తన ఎస్హెచ్జి మూడు ఆవులను కొనుగోలు చేసి రుణాన్ని తిరిగి చెల్లించిన కీర్తి, అనేక మంది మహిళల కృషితో ఇప్పుడు పెద్ద గోశాలను కలిగి ఉంది. మహిళల జీవితాలు మారుతున్నాయి మరియు వారు గ్రామీణ భారతదేశంలో మార్పు యొక్క ఇంజన్లుగా మారుతున్నారు. మార్పుల ఘనత ప్రధానమంత్రి మనకు బహుమతిగా ఇచ్చిన అటువంటి పథకాలకే చెందుతుంది అని అన్నారు.కీర్తిని ఆమె చేసిన కృషికి ప్రశంసిస్తూ, ప్రధాని దేశంలోని మహిళా జానపదుల నుండి మద్దతు కోరారు మరియు భారతదేశంలో ఒక కోటి మంది మహిళలను లఖపతి దీదీలుగా మార్చాలనుకుంటున్నట్లు చెప్పారు. దేశంలోని మహిళా జానపదుల మద్దతును కోరుతూ, భారతదేశంలో కోటి మంది మహిళలను లఖపతి దీదీలుగా మార్చాలనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టికల్ 370 అతిపెద్ద అడ్డంకి అని ప్రధాని మోదీ అన్నారు.

ఆర్టికల్ 370 మరియు దీనిని 'అభివృద్ధిలో అతిపెద్ద అడ్డంకి'గా పేర్కొంది. ఇప్పుడు మేము అడ్డంకిని తొలగించాము అని మోదీ అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ సమతుల్య అభివృద్ధి దిశగా పయనిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఒకప్పుడు పాఠశాలలను తగులబెట్టారు, నేడు పాఠశాలలు అలంకరించబడుతున్నాయి. నేడు, జమ్మూ మరియు కాశ్మీర్లో ఆరోగ్య సౌకర్యాలు వేగంగా మెరుగుపడుతున్నాయి. 2014 కి ముందు, జమ్మూ మరియు కాశ్మీర్లో 4 మెడికల్ కాలేజీలు ఉన్నాయి, ఇప్పుడు 12 మెడికల్ కాలేజీలు ఉన్నాయి గత 10 సంవత్సరాలలో భారతదేశంలో రికార్డు స్థాయిలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి; జమ్మూ-కశ్మీర్లో మాత్రమే 50 కొత్త డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయబడ్డాయి అని అన్నారు. ఆర్టికల్ 370 పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను. అది మంచి విషయం. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఆ చిత్రం ఉపకరించనుంది.

జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధానమైన అవరోధంగా ఉండేది. దానిని భాజపా తొలగించడంతో ఇప్పుడు ఈ ప్రాంతం సమతుల్యత దిశగా కదులుతోంది. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజలు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారు అని మోదీ అన్నారు. అలాగే వారసత్వ రాజకీయాలపైనా విమర్శలు చేశారు. దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూకశ్మీర్ భరించాల్సి వచ్చింది. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ ఎంత అందంగా ప్రకాశిస్తోందో... కేంద్రపాలిత ప్రాంతం యొక్క ప్రస్తుత స్థితి యొక్క ఈ మెరుపును ప్రపంచం గమనిస్తుంది అని మొబైల్ ఫోన్ల ఫ్లాష్లైట్లను స్విచ్ ఆన్ చేయమని పిఎం మోడీ ప్రజలను కోరారు. స్విట్జర్లాండ్కు వెళ్లడాన్ని ప్రజలు మరిచిపోయేలా మా ప్రభుత్వం జమ్మూ-కశ్మీర్లో పర్యాటకాన్ని మెరుగుపరుస్తుంది అని ప్రధాని మోదీ అన్నారు. గత ఏడాది 2 కోట్ల మందికి పైగా పర్యాటకులు జమ్మూ కాశ్మీర్కు చేరుకున్నారని తెలిపారు.

## మరాఠా రిజర్వేషన్ బిల్లుకు..
# మహా అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం



ముంబయి: మరాఠా రిజర్వేషన్ల బిల్లు కు మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మంగళవారం ఈమేరకు ప్రత్యేకంగా సమావేశమైంది. అంతకు ముందు మంత్రివర్గం దీనికి ఆమోద ముద్ర వేసింది. దీనిద్వారా మరాఠా సామాజిక వర్గానికి స్థానికంగా విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ లభించనుంది. ఇది చట్టరూపం దాల్చి, అమలులోకి వచ్చిన పదేళ్ల తర్వాత మరోసారి సమీక్షిస్తారు. రాష్ట్ర జనాభాలో 28 శాతం మంది ఈ వర్గానికి చెందినవారు ఉన్నారని ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే తెలిపారు. జనవరి- ఫిబ్రవరి నెలల్లో మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ విస్తృత సర్వే చేపట్టి.. దాదాపు 2.5 కోట్ల మరాఠా కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరించింది. విద్య, సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనంపై సమగ్ర నివేదికను ఇటీవల సమర్పించింది. 84 శాతం మరాఠా కుటుంబాలు వెనుకబడి ఉన్నట్లు అందులో తేలింది. రాష్ట్ర సగటు 17.4 శాతంతో పోలిస్తే.. ఈ వర్గంలో 21.22 శాతం కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు వెల్లడైంది. దీంతో వారిని రిజర్వేషన్లకు అర్హులుగా పరిగణించినట్లు బిల్లులో పేర్కొన్నారు.

## నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మాదిగల జోడో యాత్ర

- తెలంగాణలోని అన్ని జిల్లాలలో పర్యటన
- పోస్టల్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21వ తేదీ నుంచి మాదిగల జోడోయాత్ర ప్రారంభమవుతుంది అని బి ఎస్ ఎఫ్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు తెలంగాణ ఉద్యమకారుల నేత పిడమర్తి రవి పేర్కొన్నారు. మాదిగల జోడో యాత్ర నేపథ్యంలో సోమవారం హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న పాత అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అంతమే మాదిగల పంతం అని స్పష్టం చేశారు. ప్రజా సంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల సమాఖ్య, నేషనల్ దళిత సంక్షేమ సంఘం, దళిత సంక్షేమ సంఘం, మాదిగ రాజకీయ వేదిక, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, మహా ఎంఆర్పిఎస్, తెలంగాణ దళిత బహుజన సమితి, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి, తెలంగాణ దళిత దండు, మాదిగ శక్తి, తెలంగాణ దండోరా, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్, మాదిగ జేఏసీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయాలని పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. తమ జాతి హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు నిర్వహిస్తున్న ఉద్యమం అందరికీ తెలుసునని ఆయన చెప్పారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొదలైన మాదిగ జాతి హక్కుల ఉద్యమం రాష్ట్రం రెండుగా విడిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మాదిగల ఉమ్మడి రిజర్వేషన్ల కొట్లాట ఇంకా అలాగే ఉండిపోయింది అని చెప్పారు.

దళితులలో మరియు తెలంగాణలోనే అత్యధిక జనాభా కలిగిన కులంగా ఏర్పడిన మాదిగలు తమకు 12 శాతం రిజర్వేషన్ కావాలంటూ 30 ఏళ్ల మాదిగ ఉద్యమంలో సరికొత్త నినాదంతో మాదిగ జేఏసీ గా ఏర్పడి,రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న విషయం తెలుసునని అన్నారు. ఈనెల 21వ తేదీన ప్రారంభం కానున్న మాదిగల జోడో యాత్ర హైదరాబాదులోని అమీర్పేట గుండా నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి జిల్లాలోని నార్సింగి ,నల్గొండ, మహబూబాబాద్ , మెదక్, హైదరాబాద్ ,కరీంనగర్, మహబూబ్నగర్ ,ఖమ్మం, వరంగల్ వంటి ప్రాంతాలగుండా సాగుతుందని చెప్పారు. తెలంగాణలో రెండు ఎస్సీ పార్లమెంట్ స్థానాలు, ఒక జనరల్ పార్లమెంట్ స్థానాలు మాదిగలకు కేటాయించాలని పిడమర్తి రవి కోరారు .

ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల్లో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు ఎక్కువ స్థానాలు కేటాయించాలి అని ,మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోసం రాజీలేని పోరాటం చేద్దామంటూ డాక్టర్ పిడమర్తి రవి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా సరికొత్త నినాదంతో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేత డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీగా ఏర్పడి జరుగుతున్న ఉద్యమం సమీప భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించనున్నది.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ ఛైర్మన్ గజ్జలకాంతం మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదన్న నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుదాలా బాబురావు, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్,మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాక నర్సింగరావు. మార్గ జేఏసీ ప్రధాన కార్యదర్శి జోగారావు, నాయకులు నక్క మహేష్, దేవరకొండ నరేష్, జో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 9 తర్వాత లోక్సభ ఎన్నికల షెడ్యూల్

### కసరత్తు దాదాపు పూర్తి చేసిన ఎన్నికల సంఘం

- గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న ఈసీ అధికారుల బృందాలు
- లోక్సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు
- మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్లో పర్యటనకు అవకాశాలు
- ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు




దిల్లీ: సార్వత్రిక ఎన్నికల తేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. లోక్సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్ లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి 8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్లో పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది.

లోక్సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత లోక్సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. మాకు వద్దనుకున్నది రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది.

10 శాతం లేదా 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చినా ఫర్వాలేదు. కానీ, ఓబీసీ కేటగిరీ కిందే ఇవ్వాలి. విడిగా కాదు అని మరాఠా రిజర్వేషన్ల కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే స్పందించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలంటూ మరాఠా వర్గానికి చెందిన నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. కొన్నిచోట్ల అవి హింసాత్మకంగా మారాయి.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి నిర్ణయం

- అతి త్వరలో కోర్ కమిటీ సమావేశం
- అధ్యాపక బృందంతో ఉప్పు సత్యనారాయణ భేటీ
- ఘన చరిత్ర కలిగిన ఎస్వీ కాలేజీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సూర్యాపేటలోని ఎస్వీ కళాశాల అధ్యాపక సిబ్బందితో పూర్వ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు. ముఖ్యంగా ఎస్వీ కళాశాలలో పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటుపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డానం శ్రీనివాస్ మరియు సిబ్బందితో ఆయన మాట్లాడారు. నెలరోజుల గడువుతో ఎస్వీ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఒక నిర్ణయానికి వచ్చారు. సమావేశానికి ముందు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కర్నాటి కిషన్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ ఛైర్మన్ గోపగాని వెంకటనారాయణ, ఎస్వీ కళాశాల పూర్వ అధ్యక్షులు బండారు ధనుంజయ్, నంద్యాల దయాకర్ రెడ్డి, ఎం.వీరన్న, పసువులేటి వేణు, జోగేశ్వర్, ఉపాధ్యక్షులు పటేల్ నరసింహారెడ్డి, వి ఎన్ ఆర్ మూర్తి, కోశాధికారి రాఘవ, సీనియర్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, అక్కిరాజు దుర్గాప్రసాద్ తదితర ముఖ్యులతో అతి త్వరలో కోర్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా సూచనప్రాయంగా నిర్ణయించారు. కళాశాల అభివృద్ధి లక్ష్యంగా పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించాలని, కళాశాల ఆవిర్భావం నుంచి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ సమ్మేళనానికి హాజరయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తే సబబుగా ఉంటుందని అధ్యాపక సిబ్బంది తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఉప్పు సత్యనారాయణతో పాటు ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, వడ్డానం శ్రీనివాస్, జటంగి కృష్ణయ్య, సురేష్, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలం

### జర్నలిస్టుల పోరాట ఐక్యవేదిక కన్వీనర్ నంబూద్రి పాడ్



తెలంగాణ బ్యూరో: ప్రతినిధి:హంగు అర్భటాలు మంత్రులు ఉన్నత అధికారులకేనా మీడియాను పట్టించుకోని పౌర సంబంధాలశాఖ అధికారులు పట్టించుకోలేదని జర్నలిస్టుల పోరాట ఐక్యవేదిక కన్వీనర్ నంబూద్రి పాడ్ విమర్శించారు. మేడారం జాతర కవరేజ్ కి మీడియా ప్రతినిధులను పాస్ ల కోసం సమాచార శాఖ అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారని, కొందరు జర్నలిస్ట్ యూనియన్ ల నాయకుల ఇళ్లకు పాసులు చేరవేసి పనిచేసే జర్నలిస్ట్ ల ను విస్మరించి ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు. ఇక వివరాల్లోకి వెళితే ములుగు జిల్లాలో రెండేళ్లకొకసారి జరిగే సమ్మక్క సారాలమ్మ జాతర ఏర్పాట్లు చురుకుగా సాగు తున్నాయి. కేవలం అధికారులను ఎప్పుడు జోకుతు వుండే కొంతమంది జర్నలిస్ట్ నాయకుల ఇళ్లకు విఐపి/వీ వీఐపి పాస్ లు చేరవేసిన అధికారులు ఇతర జర్నలిస్ట్ ను చిన్నచూపు చూస్తూ వారిని కించపరిచే చర్యలకు ఒడిగట్టడాన్ని జర్నలిస్ట్ ల పోరాట ఐక్య వేదిక అధికారుల చర్యలను వెతిరేకిస్తుందన్నారు. జర్నలిస్ట్ ల మేలుకోసమే మేము ఉన్నామనే చెవుకు తిరిగే యూనియన్ ల నాయకులు కనీసం మీడియా పాస్ లు ఇప్పించలేని నిస్సాయతస్థిలో ఉన్నాయంటే ఇక్కడి పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి అర్థం చేసుకోవచ్చు. ఎవరి కడుపు నిండిన నిండకపోయినా మన కడుపు నిండితే చాలు అన్న చందంగా యూనియన్ నాయకులు వేవహరించిన తిరుపై జర్నలిస్ట్ లు ఆగ్రహం వెక్తం చేస్తున్నారు.హన్మకొండ ములుగు జిల్లా కేంద్రలల్లో తెల్లవారితే జాతర ప్రారంభం కావస్తున్న సాయంత్రం సమయంలో కావరేజి కోసం పాస్ లు ఇవ్వటం ఏమిటని, ఒక్కసారి గా జర్నలిస్ట్ లు సొచ్చుకరావటం తోపులాట జరిగి ఉద్రిక్త పరిస్థిలు చోటు చేసుకోవటందేనికి సంకేతం ఇది ప్రభుత్వవైపల్యంకదా అని ప్రశ్నించారు.

## హరియాణా ప్రభుత్వంపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

- అంగీకరించిన స్పీకర్ జియాన్ చంద్ గుప్తా
- ఫిబ్రవరి 22న అసెంబ్లీలో పూర్తి స్థాయిలో చర్చ
- మూడేళ్లక్రితం వీగిపోయిన కాంగ్రెస్ తెచ్చిన అవిశ్వాస తీర్మానం



చండీగఢ్: హరియాణా ప్రభుత్వంపై అసెంబ్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియాన్ చంద్ గుప్తా అంగీకరించారు. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన చర్చను 22న నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవల ప్రతిపక్ష నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ఖట్టర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తుందని ఆయన చెప్పారు. మూడేళ్ల క్రితం భాజపా-జేజేపీ (జననాయక్ జనతా పార్టీ) ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తెచ్చినా అది వీగిపోయింది. కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రి మనోహర్ ఖట్టర్ గతంలోని అవిశ్వాస తీర్మానం గురించి ప్రస్తావించారు. ప్రతి సెషన్లో తమ ప్రభుత్వం చేసిన పని గురించి తెలుసుకోవడానికి ప్రతిపక్షాలు తప్పనిసరిగా అలాంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ మళ్లీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తే, ప్రభుత్వం చేసిన పనుల గురించి వారు వినాల్సివస్తుందన్నారు. 90 మంది సభ్యుల సభలో భాజపాకు 41 మంది ఎమ్మెల్యేలు ఉండగా, దాని భాగస్వామి (జేజేపీ)కి 10 మంది ఉన్నారు. సభలోని ఏడుగురు స్వతంత్ర సభ్యుల్లో ఆరుగురు భాజపాకు మద్దతిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్కు 30మంది ఎమ్మెల్యేలుండగా, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్డి)కి ఒకరు ఉన్నారు.

## బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం అని అస్సాం ముఖ్యమంత్రి హేమంత బిశ్వ శర్మ అన్నారు. మంగళవారం విజయ సంకల్పయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన ఆయనను బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అస్సా సీఎం మాట్లాడుతూ రాబోయే కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల భాగస్వామ్యం కావాలని పిలువునిచ్చారు. బీజేపీనా ఆద రించండి, మోడీ నాయకత్వానికి ఆశీ స్సులు అందించండి అంటూ తెలంగాణ ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నరు.

## ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్యకు పరామర్శ

### సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్యని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.మూడు రోజుల క్రితం తన భర్త రామకృష్ణారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు హిమాయత్ నగర్లోని నివాసానికి కవిత వెళ్లి సంధ్యను పరామర్శించారు.రామకృష్ణారెడ్డికి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## కన్నెపల్లి వెన్నెలమ్మ... గద్దెనధిష్ఠించే వేళ



- కోటి కన్నులతో భక్తజనం ఎదురుచూపులు
- సారలమ్మ పగిడిద్ద రాజు గోవిందరాజుల ఆగమనంతో మహా జాతరకు అంకురార్పణ

మేడారం బ్యూరో , ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్ సూర్య ): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఘట్టం నేటితో ఆరంభం కానుంది కన్నెపల్లి వెన్నెలమ్మగా కొంగు బంగారు తల్లిగా కోట్లాదిమంది భక్తులకు ఇలవేల్పుగా ఉన్న తల్లిని గిరిజన సాంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆదివాసి పూజా విధానంతో బుధవారం మేడారంలోని సార్లమ్మ తల్లి గద్దెల పైకి రానుంది అదే సమయంలో సమ్మక్క భర్త పడగిద్దరాజు గంగారం మండలం పూలుగొండ నుండి ఎటునాగారం మండలం కొండాయి నుండి గోవిందరాజులు ఒకే రోజు వారి వారి గద్దెలను భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.

మొత్తానికి మహా జాతరలో మొదటి ఘట్టం బుధవారం ఉండగా ఇప్పటికే తరలివచ్చిన భక్తజన సందోహంతో మేడారం పరిసర ప్రాంతాలు నిండిపోయాయి. మంగళవారం రాత్రి వరకు భక్తుల రాక ఇంకా కొనసాగుతూనే ఉంది.





# నేటి నుంచి కుంభమేళా

## మేడారం మహా జాతర ఆరంభం

## సమ్మక్క సారలక్కల గద్దెల దర్శనానికి తరలి వస్తున్న భక్తగణం



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 21వ తేదీ బుధవారం నుంచి మేడారం జాతర ఘనంగా జరగనుంది. తెలంగాణ కుంభమేళాగా పిలిచే ఈ మహా జాతర సమయంలో దేశం నలువైపుల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి రెండు గద్దెలను దర్శించుకుంటారు. అమ్మవారికి తలనీలాలు సమర్పించి పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లంతో, కుంకుమ భరిణెలను మొక్కులుగా చెల్లిస్తారు. ఇలా చేయడం వల్ల వనదేవతలు తమ కష్టాలన్నీ తీరుస్తారని చాలా మంది నమ్ముతారు. ఇదిలా ఉండగా మేడారం వనదేవతల చరిత్ర గురించి రెండు కథలు ప్రచారంలో ఉన్నాయి. 1996లోనే ఈ జాతరను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించారు. భారతదేశంలో కుంభమేళా తర్వాత అత్యధికులు హాజరయ్యే జాతర ఇదే. ఈ సందర్భంగా సమ్మక్క, సారలక్క జాతరకు సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలపై సూర్య ప్రత్యేక కథనం...



### ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర

తెలంగాణా కుంభమేళా అయిన మేడారం జాతర రేపటి నుండి ప్రారంభం కానుంది. గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలుస్తున్న సమ్మక్క–సారలమ్మ మేడారం జాతర నేపథ్యంలో వనమంతా జనసంద్రంగా మారింది . జాతీయస్థాయిలో గుర్తించబడిన మేడారం జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి చాలా ఘనంగా జరుగుతోంది. వివిధ రాష్ట్రాల నుండి కోట్లాదిగా వచ్చే భక్తులతో మేడారం కుంభ మేళాను తలపిస్తుంది. ఈ మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను తెలంగాణ కుంభమేళాగా అభివర్ణిస్తారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించారు. అయితే మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలంటూ ఎంతో కాలంగా డిమాండ్ వినిపిస్తుంది ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానున్న ఈ జాతరకు కోటికి పైగా భక్తులు రానున్నారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా దేశ నలుమూలలు, వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

### విగ్రహాలు లేని జాతర ఇది

గిరిజన సంప్రదాయాన్ని కళ్లకు కట్టే సమ్మక్క–సారలమ్మ జాతర"లో అత్యంత ప్రత్యేకత ఆ తల్లులకు ఎలాంటి విగ్రహాలు లేకపోవటం . చిలకలగుట్ట మీద నుండి సమ్మక్కను కుంకుమ భరిణి రూపంలో తెచ్చి గద్దె మీద ప్రతిష్టించటం .. మేడారంలో చాలా ఘనంగా రెండేళ్లకోసారి జరిగే ఈ మహా జాతర రేపటి నుంచే ప్రారంభం కానుంది. .. ఇప్పటికే సమ్మక్క, సారలమ్మ దీక్ష తీసుకున్న భక్తులు మేడారానికి చేరుతుండగా.. ఆ ప్రాంగణమంతా భక్త జన సందోహంతో కోలాహలంగా మారింది. విగ్రహాలు లేని విశిష్టమైన సమ్మక్క సారలమ్మల జాతర చాలా ప్రశస్తమైనది. కొండా కోనల్లో గిరిజన సాంప్రదాయాల మేరకు నిర్వహించే ఈ జాతరకు ఇప్పటికే ఇసుకేస్తే రాలనంత మంది భక్తులు వెళ్తున్నారు. ఎడ్ల బండ్ల నుండి హెలికాప్టర్ వరకు రవాణా సౌకర్యాలతో అటు ప్రాచీన సంస్కృతి , ఆధునిక నాగరికతల మేళవింపుగా మేడారం జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది.

### కాకతీయుల పాలనలో..

చరిత్రను పరిశీలిస్తే.. 13వ శతాబ్దంలో మేడారం కాకతీయ రాజుల పాలనలో ఉండేది. అడవిలో గిరిజనులు ఒకరోజు వేటకు వెళ్లగా అక్కడ పులులు కాపలాగా ఉన్న ఓ పసిపాపను గమనించారు. ఆ పాపను కోయదొరలు దైవ స్వరూపంగా భావించారు. తను గూడెనికి వచ్చినప్పటి నుంచి అన్ని శుభాలే జరగడంతో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున తనకు సమ్మక్క అని పేరు పెట్టారు. పెరిగి పెద్దయిన తర్వాత గిరిజన రాజైన పగిడిద్ద రాజుతో వివాహం జరిపించారు. వారికి జంపన్న, సారలమ్మ, నాగులమ్మ అనే ముగ్గురు సంతానం కలిగారు. ఆ పాపకు సమ్మక్క అని నామకరణం చేశారు.

### గిరిజనులపై యుద్ధం...

కాకతీయులకు సామంత రాజుగా ఉన్న పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించేవాడు. ఓసారి తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సమయంలో తమ పంటలు పండలేదని, తాము కప్పం చెల్లించలేమని పగిడిద్ద రాజు వేడుకున్నారు. అయినా కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు అవేమీ పట్టించుకోకుండా గిరిజనులపై యుద్ధం ప్రకటించాడు. సంపంగి వాగు దగ్గర భీకర యుద్ధం ప్రారంభమైంది. శత్రు సైన్యం పగిడిద్ద రాజును వెనుక నుంచి పొడిచి చంపారు.

### సమ్మక్క, సారలక్కకు ప్రత్యేక పూజలు



ఈ విషయం తెలుసుకున్న సమ్మక్క అల్లుడు గోవిందరాజు, కూతురు సారలమ్మ కలిసి యుద్ధంలో ప్రవేశించారు. సమ్మక్క అసామాన్య యుద్ధ ప్రతిభకు కాకతీయ సైన్యం కనమరుగు అయ్యింది. దీంతో భయపడిన శత్రుసైన్యం సమ్మక్క, సారలక్కను కూడా వెనుక నుంచి పొడిచారు. జంపన్నను కూడా చంపేసి వాగులో పడేశారు. అప్పటి నుంచి అది జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. సమ్మక్క మాత్రం శరీరం నిండా బాణాలతో నడుస్తూ ముందుకు సాగింది. తనను వెతుక్కుంటూ గిరిజనులు ముందుకెళ్లారు. అయితే అక్కడ సమ్మక్క కనిపించలేదు. కానీ వారికి చిలకలగుట్ట దగ్గర ఉన్న నాగచెట్టు కింద ఒక కుంకుమ భరిణె కనిపించింది. సమ్మక్క తల్లి కుంకుమ భరిణెగా మారిందని.. సారలమ్మ మేడారంలోని కన్నెపల్లిలో వెలిసిందని నమ్మారు. ఆ తర్వాత తప్పు తెలుసుకున్న ప్రతాపరుద్రుడు సమ్మక్క భక్తుడిగా మారిపోతాడు. అప్పటినుంచి ప్రతి ఏటా సమ్మక్క, సారలక్కకు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా మారింది.

### గద్దెల రూపంలో...



తెలంగాణలోని ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలోని మేడారం ఒక గిరిజన కుగ్రామంలో జరగనున్న ఈ కుంభమేళాకు తరలి వచ్చేందుకు ఇప్పటికే అందరూ మేడారం బాట పట్టారు. రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహిస్తారు. కోట్లాది మంది ప్రజలు అమ్మవార్లను దర్శించుకుని తరిస్తారు. ప్రకృతి మొత్తం మేడారంలో సమ్మక్క, సారలమ్మల నామజపంతో , ఎదురు కోళ్ళతో , శివసత్తుల పూనకాలతో ఆద్యంతం భక్తి పారవశ్యంతో మునిగిపోతుంది. జంపన్న వాగు స్నానాలు ఆచరించటానికి సిద్ధం అయ్యింది. ఛత్తీస్ గడ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిస్సా తదితర రాష్ట్రాల నుండి భక్తులు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకోవటానికి మేడారం బాట పట్టారు. సుదూర ప్రాంతాల నుండి కాలినడకన అమ్మలను దర్శించుకోటానికి వచ్చే భక్తులు కూడా ప్రతీ మేడారం జాతరలో కనిపి స్తారు. మేడారంలో ప్రతిరోజూ వనదేవతల గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగిపోతుంది. నిత్యం భక్తులు గద్దెల దగ్గరకు వెళ్లి అమ్మలను దర్శించుకునే వీలును కల్పించారు. ములుగు జిల్లా కేంద్రం నుంచి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో మారుమూల అటవీ ప్రాంతంలో మేడారం గ్రామం ఉంది. నాలుగు రోజుల జాతరలో భాగంగా గద్దెనెక్కిన దేవతలు చివరికి వన ప్రవేశం చేస్తారు. దీంతో మహా జాతర ముగుస్తుంది.

**రెండేళ్లకోసారి జాతర:** ఆ తర్వాత కొంతకాలానికి ప్రతాపరుద్రుడు కోయరాజులు కట్టాల్సిన క ప్పం కట్టాల్సిన పనిలేదని ప్రకటిస్తారు. సమ్మక్కకు భక్తుడై కానుకలు స మర్పించాడు. రెండేళ్లకోసారి జాతర నిర్వహించాలని ఆదేశాలు సైతం జా రీ చేశాడు. ఈ సమ్మక్క సారలమ్మ జాతర అలా మొదలయ్యిందనే కథ విస్తృతంగా ప్రచారంలో ఉంది. కుంకుమ భరిణెలనే సమ్మక్కగా భావిం చి అప్పటినుంచి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క–సారలమ్మ జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకొనే సాంప్రదాయం ఏర్పడింది. మేడారానికి వెళ్లేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే భక్తుల కోసం ఆర్టీసీ, రైల్వేలు ప్రత్యేక సర్వీసులు నడుపుతుండగా, తెలంగాణ పర్యటక శాఖ హెలికాప్టర్ సర్వీసులు కూడా ప్రారంభించింది. మేడారం జాతరకు 6000 బస్సులు

### సాధారణ ప్రయాణికులకు సజ్జనార్ విజ్ఞప్తి

మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఇప్పటికే బస్సులు అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. రద్దీ అధికంగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులు ఏర్పాటు చేసి అక్కడి నుంచి బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ **(ట్విటర్)లో పోస్ట్ చేశారు**

మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్ద మొత్తంలో మేడారం జాతరకు బస్సులను తిప్పుతున్నందున రెగ్యులర్ సర్వీసులను తగ్గించాం. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశముంది. ఈ సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలి. మేడారం జాతర పూర్తయ్యే వరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతున్నా. తెలంగాణకే తలమానికమైన ఈ పండుగను విజయవంతం చేసేందుకు ప్రజలంతా సహకరించాలి అని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

### హెలికాప్టర్ సైతం అందుబాటులో...



ఒకప్పుడు ఎడ్ల బండ్లతో జరిగిన జాతర ఇప్పుడు హెలికాప్టర్ స్థాయికి చేరుకుంది.. ఈసారి కూడా మేడారం భక్తులకు హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 21 నుంచి 25 వరకు హెలికాప్టర్ సేవలు భక్తులకు అందుబాటులో ఉంటాయి. హనుమకొండ నుంచి హెలికాప్టర్ సేవలు మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం అందుబాటులో ఉంటాయి. హెలికాప్టర్లో వెళ్లే వారికి కోసం ప్రత్యేక దర్శనాల కోసం ఏర్పాట్లు చేశారు. మొక్కులు చెల్లించిన తర్వాత హనుమకొండకు తిరుగు ప్రయాణం ఉంటుంది. మేడారంలోనే ప్రత్యేకంగా హెలికాప్టర్ జాయ్ రైడ్ కూడా ఉంటుంది. జాతర పరిసరాలను విహంగ వీక్షణం చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు. హన్మకొండ నుంచి మేడారం జాతరకు ప్రయాణీకులు ఒక రౌండ్ ట్రిప్తో సహావిఐపి దర్శనాన్ని పొందవచ్చు. దీనికి ఒక్కొక్కరికి రూ. 28,999 చెల్లించాల్సి ఉంటుంది. హెలికాప్టర్లో ఒకేసారి ఆరుగురు ప్రయాణించే వీలు ఉంది. కుటుంబం మొత్తం ఒకే ట్రిప్లో మేడారం వెళ్లడానికి బుక్ చేసుకోవచ్చు. జాతర జరిగే ప్రాంతం మీదుగా 6 నుంచి 7 నిమిషాల పాటు గాలిలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టనుంది. అమ్మ వారి గద్దెల పక్క నుంచి మొద లయ్యే రైడ్ జంపన్న వాగు, చిలుకల గుట్ట పక్కనుంచి చుట్టూరా ఉండే జాతర పరిసరాల మీదుగా ఉంటుంది. దీని ద్వారా మేడారం జాతర ప్రదేశాన్ని విహంగ వీక్షణం చేయొచ్చు. జాయ్ రైడ్ కోసం ఒక్కొక్కరి నుంచి రూ. 4800 ఛార్జీ వసూలు చేయనున్నారు. హెలికాప్టర్ టిక్కెట్లు, ఇతర సమాచారం కోసం 74834 33752, 04003 99999 నంబర్లలో సంప్రదించవచ్చు.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**





# ఓడినా.. బజ్‌బాల్‌ను కొనసాగిస్తాం : ఇంగ్లండ్ హెడ్ కోచ్




భారత్తో మూడో టెస్టో ఘోర పరాజయం ఎదురైనా.. బజ్బాల్ అప్రోచ్ను కొనసాగిస్తామని ఇంగ్లండ్ హెడ్ కోచ్ మెక్కల్లమ్ అన్నాడు. ఈ ఘోర పరాజయానికి, బయటి విమర్శలకు భయపడేది లేదని స్పష్టం చేశాడు. ఐదు టెస్ట సిరీస్లో భాగంగా రాజ్కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టో ఇంగ్లండ్ 434 పరుగుల భారీ తేడాతో భారత్ చేతిలో ఓటమిపాలైంది. దాంతో ఐదు మ్యాచ్ల సిరీస్లో 2-1తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా భారత్కు ఇది అతిపెద్ద విజయం కాగా.. ఇంగ్లండ్కు రెండో అతిపెద్ద పరాజయం. ఈ క్రమంలో ఆ జట్టు ఆట తీరుపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. బజ్బాల్ అప్రోచ్ను పక్కనపెట్టి పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ చేయాలని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు సూచించారు. ఆ డీఆర్ఎస్ నిర్ణయాలు మా కొంపముంచాయి: బెన్ స్టోక్స్ టర్నింగ్ ట్రాక్స్ ఉండే భారత్లో బజ్బాల్ వ్యూహం పనికి రాదని మైకేల్ వాన్ వంటి ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు సలహాలు ఇచ్చారు. ఈ విమర్శలపై స్పందించిన మెక్కల్లమ్ బజ్బాల్ వ్యూహం పట్ల తమకు ఎలాంటి విచారం లేదని స్పష్టం చేశాడు. బయటి విమర్శలను అస్సలు పట్టించుకోమని, పరాజయాల నుంచి ఎలా వుంజుకోవాలో తమ ఆటగాళ్లకు బాగా తెలుసని చెప్పాడు.'మేం వుంజుకుంటాం.

టీమిండియాను ఒత్తిడిలోకి నెడతాం. 7 లేదా 8 రోజుల తర్వాత సిరీస్ డిసైడర్ మ్యాచ్ ఎంత రసవత్తరంగా ఉండబోతుందో చర్చింకుంటామని ఆశిస్తున్నా. బజ్బాల్పై వచ్చే విమర్శలను పట్టించుకోం. గత 18 నెలల కిందటి కంటే ప్రస్తుతం తమ జట్టు మెరుగ్గా రాణిస్తుంది'అని తెలిపాడు.భారత్ విధించిన 557 పరుగుల లక్ష్య చేధనలో ఇంగ్లండ్ 122 పరుగులకే కుప్పకూలింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జడేజా(5/41) ఐదు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.తొలి ఇన్నింగ్స్లో 445 పరుగులు చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్లో 430/4 వద్ద డిక్లేర్ చేసింది.

## డకెట్.. మీకు అంత సీన్ లేదు!

### యశస్విని చూసి మీరు నేర్చుకోండి : ఇంగ్లండ్ మాజీ క్రికెటర్




టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. తమ బజ్బాల్ అప్రోచ్ను చూసి దూకుడుగా ఆడుతున్నాడని బెన్ డక్కెట్ చేసిన వ్యాఖ్యలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజిర్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. యశస్వి జైస్వాల్ ఇంగ్లండ్ ఆటను చూసి నేర్చుకోలేదని చురకలంటించాడు. పేదరికం జయించి ఒక్కో అడుగు ముందుకేస్తూ అంతర్జాతీయ క్రికెటర్గా ఎదిగిన యశస్వి జైస్వాల్ను చూసి ఇంగ్లండ్ ఆటగాళ్లు నేర్చుకోవాలని హితవు పలికాడు.రాజ్కోట్ టెస్ట్ వేదికగా జరిగిన మ్యాచ్లో యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ మ్యాచ్లో యశస్వి శతకం పూర్తి చేసిన తర్వాత డకెట్ మాట్లాడుతూ.. తమ బజ్బాల్ బ్యాటింగ్ అప్రోచ్ను ఇతర జట్లు కాపీ కొడుతున్నాయని, యశస్వి మా ఆట తీరుతోనే దూకుడుగా ఆడుతున్నాడని వ్యాఖ్యానించాడు. ఇది తమకు గర్వంగా ఉందని చెప్పాడు. ఈ వ్యాఖ్యలపై నాజిర్ హుస్సేన్ ఘాటుగా స్పందించాడు. 'యశస్విపై డకెట్ చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే అతను ఇంగ్లండ్ను చూసే దూకుడుగా ఆడుతున్నాడనే అర్థం వస్తోంది. వాస్తవం ఏంటంటే అతనికి ఇంగ్లండ్ ఏం నేర్పలేదు. జీవితంలో ఎదురైన సవాళ్లు, కష్ట నష్టాలతో పాటు ఐపీఎల్ నుంచి యశస్వి ఎంతో నేర్చుకున్నాడు.కాబట్టి ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. ఈ బజ్బాల్ యుగంలో ఇంగ్లండ్ మరింత మెరుగుపడాలంటే విమర్శలకు దూరంగా ఉండాలి. వీలైతే యశస్విని చూసి ఏమైనా నేర్చుకోండి.'అని నాజిర్ హుస్సేన్ చురకలంటించాడు.రాజ్కోట్ టెస్టో భారత్ 434 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. భారత్ విధించిన 557 పరుగుల లక్ష్య చేధనలో ఇంగ్లండ్ 122 పరుగులకే కుప్పకూలింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జడేజా(5/41) ఐదు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.తొలి ఇన్నింగ్స్లో 445 పరుగులు చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్లో 430/4 వద్ద డిక్లేర్ చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 319 పరుగులకు కుప్పకూలింది. ఈ విజయంతో ఐదు టెస్ట సిరీస్లో 2-1తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ శుక్రవారం నుంచి రాంచీ వేదికగా ప్రారంభం కానుంది.

# భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్

**• ఐపీఎల్ 2024 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం • ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్**






భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. అప్కమింగ్ ఐపీఎల్ 2024 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ తెలిపారు. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ కోసం వేచిచూస్తున్నామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఐపీఎల్ షెడ్యూల్పై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఈ మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ప్రభుత్వ అధికారులతో చర్చిస్తుందని చెప్పారు. ఎన్నికల తేదీలు, సెక్యూరిటీ విషయంపై భారత హోమ్ మంత్రిత్వశాఖతో సంప్రదింపులు జరువుతున్నట్లు తెలిపారు.

'ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుపై కసరత్తులు చేస్తున్నాం. భారత హోం మంత్రిత్వ శాఖ, భారత ఎన్నికల సంఘం నుంచి పోలింగ్ షెడ్యూల్పై స్పష్టత రావాల్సి ఉంది. ఎన్నికల తేదీలు వచ్చిన వెంటనే షెడ్యూల్ను ఫైనలైజ్ చేస్తాం. ఇప్పటికే టోర్నీకి సంబంధించిన అనుమతులపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ దృష్టి పెట్టింది. లీగ్ ప్రారంభానికి కావాల్సిన అనుమతులు లభించడంతో పాటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఐపీఎల్ షెడ్యూల్ను ప్రకటిస్తాం. ఐపీఎల్ షెడ్యూల్ను రెండు దశలుగా ప్రకటించాలనుకుంటున్నాం. ఐపీఎల్ 2019 మాదిరే కొన్ని మ్యాచ్ల షెడ్యూల్ను ముందుగా ప్రకటించి.. మిగతా మ్యాచ్ల తేదీలను తర్వాత ప్రకటిస్తాం. ఎన్నికల ముందు ఒక దశలో.. ఎన్నికల తర్వాత మరో దశలో మ్యాచ్లు నిర్వహించాలనుకుంటున్నాం. భారత్లోనే ఐపీఎల్ జరిగేలా కేంద్ర ప్రభుత్వం, సంబంధిత ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం.

ముందుగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కోసం ఎదురు చూస్తున్నాం. ఎన్నికల తేదీల ప్రకారం షెడ్యూల్ను ఖరారు చేయాల్సి ఉంది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు లేవో.. ఎక్కడున్నాయో చూసుకొని షెడ్యూల్ను రూపొందిస్తాం. 'అని అరుణ్ సింగ్ ఓ జాతీయ ఛానెల్తో అన్నారు. ఇక మార్చి 22 నుంచి మే 30 లోవు ఐపీఎల్ 2024 సీజన్ను పూర్తి చేయాలని బీసీసీఐ భావిస్తోంది.

జూన్ 1 నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ముందుగానే టోర్నీని ముగించాలనుకుంటోంది. ఈ సారి డబుల్ హెడర్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఎన్నికలు, ఫలితాలు వెల్లడించే సమయంలో మ్యాచ్లు లేకుండా షెడ్యూల్ను రూపొందిస్తున్నట్లు సమాచారం.

## ఇది చూసైనా బుద్ధి తెచ్చుకుందాం

### సచిన్ టెండూల్కర్



టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వీడియోను షేర్ చేశారు. ప్లాస్టిక్ వల్ల పర్యవరణానికి ఎంతో హానీ కలుగుతుందని, భవిష్యత్తు తరాల కోసం ప్రకృఎతిని రక్షించేందుకు బాధ్యతా యుతంగా ఉందామని పిలువునిచ్చారు.

సచిన్ టెండూల్కర్ షేర్ చేసిన వీడియో నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ఈ వీడియోలో ఓ వులి.. నీటి కొలనులో ఉన్న ప్లాస్టిక్ బాటిల్ను తన నోటితో తీసి వేసింది. ఈ వీడియోను మహారాష్ట్ర టూరిజం షేర్ చేయగా.. సచిన్ టెండూల్కర్ రీట్వీట్ చేశారు. 'ఓ టైగర్ ప్లాస్టిక్ బాటిల్ తీసేసి... పర్యావరణాన్ని రక్షించాలని బోధించింది. కాబట్టి పర్యవరణాన్ని రక్షించేందుకు మనవంతుగా బాధ్యత వహిద్దాం'అని సచిన్ క్యాప్షన్గా పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది. మానవ జీవితంలో భాగమైన ప్లాస్టిక్ వల్ల పర్యవరణానికి తీరని నష్టం జరుగుతుంది. ముఖ్యంగా అడవుల్లో జంతువులకు ప్లాస్టిక్ తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. మూగ జీవాలు ప్లాస్టిక్ను తిని మృఎత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ బాటిళ్లను ఎక్కడ పడితే అక్కడ పడివేయకుండా బాధ్యతా యుతంగా ఉండాలని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు.సముద్రాలు, చెరువులు, అడువులు, నదులు అన్నీ ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం అవుతున్నాయి. మనుష్యులే బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే తప్పా ఈ విషయంలో పెద్దగా మార్పులు వచ్చే అవకాశం లేదు. కనీసం సచిన్ షేర్ చేసిన వీడియోను చూసైనా.. ప్లాస్టిక్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉంటూ.. పర్యవరణాన్ని కాపాడుదామని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

## 16 ఏళ్లుగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ధోనీ..




భారత క్రికెట్ చరిత్రలో ధోనీ ఓ లీడర్గా తనదైన గౌరవాభిమానాలను సొంతం చేసుకున్నాడు. టీంను ముందుండి నడిపించడంలో, యువక్రీడాకారులను ప్రోత్సహించడంలో తనదైన గుర్తింపు సొంతం చేసుకున్నాడు. తాజాగా ధోనీ సీఎస్కే టీం సభ్యుడిగా 16 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా సీఎస్కే ధోనికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపింది. తలాకు తిరుగేలేదంటూ బ్రహ్మరథం పట్టింది. అయితే, ఇన్నేళ్లుగా సీఎస్కే కెప్టెన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ధోని పారితోషికంలోనూ పలు మార్పులు చోటుచేసు కున్నాయి. 2008 ఆక్షన్లో తొలిసారి సీఎస్కే ధోనిని 1.5 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. 2010 వరకూ ధోనీ ఇదే పారితోషికాన్ని అందు కున్నాడు. కానీ, 2011-13 మధ్య అతడి పారితోషికం 1.8 మిలియన్ డాలర్లకు చేరింది. 2014-17 మధ్య సీజన్కు రూ.12.5 కోట్ల చొప్పున ధోనీ తీసుకున్నాడు. ఇక 2018-21 మధ్య ఇది ఏకంగా సీజన్కు రూ.15 కోట్లకు చేరింది. అయితే, 2022 నుంచి సీఎస్కే ధోనీకి ఒక్కో సీజన్కు రూ.12 కోట్లు చెల్లిస్తోంది.

# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్ ఆడే భారత తుది జట్టు ఇదే!




ఇంగ్లండ్తో ఐదు టెస్ట సిరీస్లో వరుసగా రెండు విజయాలు సాధించి జోరు మీదున్న టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. రాంచీ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నాలుగో టెస్టో పర్యాటక ఇంగ్లండ్తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధించి 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తుంటే.. ఎలాగైనా ఈ మ్యాచ్లో గెలిచి సిరీస్ డిసైడర్ ఆడాలని ఇంగ్లండ్ పట్టుదలతో ఉంది.ఈ మ్యాచ్కు టీమిండియా ఎలాంటి కాంబినేషన్తో బరిలోకి దిగుతుందనేది ఆసక్తికరంగా మారింది. వర్క్లోడ్ మేనేజ్మెంట్లో భాగంగా జస్ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి రెస్ట్ ఇవ్వనుండగా.. డబుల్ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ వెన్ను గాయంతో బాధపడుతున్నాడు. గాయం నుంచి కోలుకున్న కేఎల్ రాహుల్ జట్టుకు అందుబాటులోకి వచ్చాడు.

**బుమ్రాకు రెస్ట్:** దాంతో తుది జట్టు ఎంపిక కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మకు సవాల్గా మారింది. జస్ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇస్తే ఆకాశ్ దీప్, ముకేష్ కుమార్లలో ఒకరికి అవకాశం దక్కనుంది. అయితే అనుభవం దృఎష్యా ముకేష్ కుమార్కే తొలి ప్రాధాన్యత లభించనుంది. రివర్స్ స్వింగ్తో పాటు వైవిధ్యం కొరుకుంటే మాత్రం ఆకాశ్ దీప్ అరంగేట్రం చేయవచ్చు.

ఎక్స్ట్రా స్పిన్నర్తో బరిలోకి దిగితే అక్షర్ పటేల్ జట్టులోకి వస్తాడు. అప్పుడు సిరాజ్ ఒక్కడే పేస్ బాధ్యతలు పంచుకుంటాడు. రాంచీ పిచ్ ఆరంభంలో బ్యాటింగ్కు అనుకూలంగా ఉండి పేసర్లకు సహకరిస్తోంది. తర్వాత స్పిన్నర్లకు అనుకూలంగా మారుతోంది.

**కేఎల్ రాహుల్ రీ ఎంట్రీ:** గాయంతో గత రెండు మ్యాచ్లకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్.. రాంచీ టెస్టు అందుబాటులోకి వచ్చాడు. అతని రాకతో రజత్ పటీదార్ బెంచ్కు పరిమితం కానున్నాడు. అతను గత రెండు మ్యాచ్లో దారుణంగా విఫలమయ్యాడు. మరోవైపు అరంగేట్ర మ్యాచ్లోనే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ సత్తా చాటడంతో వారు జట్టులో కొనసాగనున్నారు.

**యశస్వి జైస్వాల్ డౌట్:** డబుల్ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. అతను పూర్తిగా కోలుకోకుంటే రాంచీ టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. అదే జరిగితే రజత్ పటీదార్, దేవదత్ పడిక్కల్లో ఒకరికి అవకాశం దక్కుతుంది. అప్పుడు శుభ్మన్ గిల్ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. స్పిన్నర్ల విషయంలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ కొనసాగనుండగా.. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్లో ఒకరు బరిలో దిగనున్నారు.

**భారత తుది జట్టు (అంచనా)**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్/అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్/ముకేష్ కుమార్.

### తిలక్ వర్మ మెరుపు హాఫ్ సెంచరీ..

## ఛాంపియన్‌గా హైదరాబాద్!



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2024లో హైదరాబాద్ ఛాంపియన్గా నిలిచింది. గతేడాది పేలవ ప్రదర్శనతో ప్లేట్ గ్రూప్లో పోటీపడిన హైదరాబాద్.. మేఘాలయ జట్టుతో జరిగిన ఫైనల్లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయం ద్వారా ఎలైట్ డివిజన్కు అర్హత సాధించింది. వచ్చే ఎడిషన్లో ఎలైట్ గ్రూప్లో తలపడనుంది. రన్నరప్గా నిలిచిన మేఘాలయ కూడా ఎలైట్ డివిజన్కు అర్హత సాధించింది.ఉప్పల్ స్టేడియం వేదికగా మంగళవారం ముగిసిన ఫైనల్లో హైదరాబాద్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. 198 పరుగుల సాధారణ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు 5 వికెట్లు కోల్పోయి చేధించింది. కెప్టెన్ తిలక్ వర్మ(64), ఓపెనర్ గహ్లోత్ రాహుల్ సింగ్(62) మెరుపు హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన మేఘాలయ 83 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. హైదరాబాద్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ 5 వికెట్లతో సత్తా చాటగా.. రోహిత్ రాయుడు మూడు వికెట్లు తీసాడు. రిషభ్ బస్లాస్, తిలక్ వర్మకు తలో వికెట్ దక్కింది.

అనంతరం హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్లో 350 పరుగులు చేసింది. నితేశ్ రెడ్డి(122), వికెట్ కీపర్ ప్రజ్ఞయ్ రెడ్డి(102) శతకాలతో రాణించారు. తిలక్ వర్మ(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఫలితంగా మేఘాలయ కంటే తొలి ఇన్నింగ్స్లో 46 పరుగుల ఆధిక్యం సంపాదించింది. 46 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన మేఘాలయ.. 243 పరుగులకు ఆలౌటైంది. లెఫ్టార్మ్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు.

### సానియా మీర్జా అంటూ కేకలు.. షోయబ్ మాలిక్

## మూడో భార్య సనా జావెద్‌కు చేదు అనుభవం



భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ ల వైవాహిక బంధం ముగిసిన సంగతి తెలిసిందే. సానియా నుంచి విడిపోయిన షోయబ్ మాలిక్... పాక్ సినీ నటి సనా జావెద్ ను పెళ్లాడాడు. వీరి వివాహంపై అటు పాకిస్థాన్ లో కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. షోయబ్ మాలిక్ కు ఇది మూడో పెళ్లి కాగా... సనాకు రెండో వివాహం. మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ అభిమానుల నుంచి సనాకు తాజాగా చేదు అనుభవం ఎదురయింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2024లో భాగంగా ముల్తాన్ సుల్తాన్స్ - కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ చూసేందుకు సనా క్రికెట్ స్టేడియంకు వచ్చింది. కరాచీ కింగ్స్ తరవున ఆడుతున్న మాలిక్ ఆటను చూసేందుకు ఆమె వచ్చింది. ఇన్నింగ్స్ బ్రేక్ మధ్యలో ఆమె నడుచుకుంటూ వెళ్తుండగా... ఓ ప్రేక్షకుడు ఆమెను ఆట పట్టించారు. పదేపదే సానియా మీర్జా అంటూ కేకలు వేశాడు. దీంతో, తీవ్ర అసంతృఎప్తికి గురైన సనా... కోపంగా వెనక్కి చూస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# డ్యాన్స్ రియాలిటీ షోలో చాహల్ సతీమణి.. మద్దతుగా శ్రేయస్ అయ్యర్!

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ సతీమణి ధనశ్రీ వర్మ.. ప్రముఖ హిందీ డ్యాన్స్ రియాలిటీ షో 'ఝలక్ దిక్లా జా' సీజన్ 11లో ఫైనల్కు అడుగు దూరంలో నిలిచింది. వైల్డ్ కార్డ్ ద్వారా ఈ రియాలిటీ షోలోకి ఎంట్రీ ఇచ్చిన ధనశ్రీ.. సూపర్ పెర్ఫామెన్స్తో ఫైనల్కు చేరువైంది. ఆ షో రూల్స్ ప్రకారం ఫైనల్ చేరాలంటే.. జడ్జీల మార్కులతో పాటు ప్రేక్షకుల మద్దతు కూడా కావాలి. దాంతో ప్రేక్షకుల మద్దతు కూడగట్టేందుకు యుజ్వేంద్ర చాహల్ రంగంలోకి దిగాడు. తన సహచర ఆటగాళ్లు మహమ్మద్ సిరాజ్, సూర్యకుమార్ యాదవ్, శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్లు ధనశ్రీ వర్మకు మద్దతు తెలువుతున్న వీడియోను ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నాడు. మోకాలి గాయం నుంచి కోలుకొని అద్భుత ప్రదర్శనతో ఫైనల్కు చేరువైన ధనశ్రీ వర్మకు మద్దతుగా ఓటు వేయాలని ఈ స్టార్ ఆటగాళ్లంతా ప్రేక్షకులను అభ్యర్థించారు. ఈ వీడియోను ఇన్స్టా వేదికగా షేర్ చేసిన ధనశ్రీ వర్మ భారత ఆటగాళ్లందరికి ధన్యవాదాలు తెలిపింది. 'నా బెస్ట్ ఫ్యామిలీ నుంచి మద్దతు లభించడం నా అదృఎష్టం. ఈ రియాలిటీ షోలో నా పెర్ఫామెన్స్ చూసిన మీకు ధన్యవాదాలు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. 'అని క్యాప్షన్గా పేర్కొంది.ధనశ్రీ వర్మకు మద్దతు తెలిపిన టీమిండియా ఆటగాళ్లలో సిరాజ్ మినహా అందరూ టీమిండియాకు దూరంగా ఉన్నారు. చీల మండ గాయంతో సూర్యకుమార్ యాదవ్ దూరమవ్వగా.. పేలవ ఫామ్తో చాహల్, శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్ భారత తుది జట్టులో చోటు కోల్పోయారు. వీళ్లంతా ఐపీఎల్ 2024 సీజన్లోనే బరిలోకి దిగనున్నారు.ధన శ్రీ వర్మ మోకాలి గాయంతో ఏడాదిన్నర పాటు ఇంటికే పరిమితమైంది. ఈ గాయం నుంచి పూర్తిగా కోలుకున్న ఆమె.. సూపర్ పెర్ఫామెన్స్తో రియాలిటీ షోలో సత్తా చాటుతుంది. ఇక ధన శ్రీ వర్మ, శ్రేయస్ అయ్యర్ల మధ్య వివాహేతర సంబంధం ఉందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. చాహల్ లేకుండా అయ్యర్తో కలిసి ధన శ్రీ వర్మ తిరగడంతో ఈ వార్తలకు బలం చేకూరింది.ఈ రిలేషన్షిప్ కోసం ధన శ్రీ వర్మ.. చాహల్కు విడాకులు కూడా ఇవ్వనుందని ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను చాహల్-ధనశ్రీ వర్మలు ఖండించారు. ఇవన్నీ తప్పుడు వార్తలేనని ప్రచారం చేశారు.



# రాయన్ ఫస్ట్ లుక్

మల్టీ టాలెంటెడ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్ గా తన 50వ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ కిషన్తో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ధనుష్కి దర్శకుడిగా ఇది రెండో సినిమా. కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్రలో కనిపించనున్న ప్రాజెక్ట్ని 50ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఈ రోజు, మేకర్స్



ఈ తమిళం, తెలుగు, హిందీ త్రిభాషా టైటిల్ను 'రాయన్' గా అనౌన్స్ చేశారు. ధనుష్, సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్లను అప్రాన్లతో ఉన్న రాయన్ ఫస్ట్-లుక్ పోస్టర్ను కూడా విడుదల చేశారు. ధనుష్ ఫుడ్ ట్రక్ ముందు నిలబడి ఉండగా, సందీప్ కిషన్ వాహనం లోపల, కాళిదాస్ దానిపై కూర్చున్నాడు. వారు తమ చేతుల్లో స్కేవర్లు, కత్తులతో కనిపించారు. ధనుష్ ఆప్రాన్పై రక్తపు గుర్తులను మనం గమనించవచ్చు. డ్రెస్సింగ్ వారు చెఫ్లని సూచిస్తుండగా, వారి ముఖాల్లోని ఎక్స్ ప్రెసన్ , వారి చేతుల్లోని ఆయుధాలు వారు కేవలం చెఫ్లు మాత్రమే కాదని సూచిస్తాయి. ధనుష్ హ్యాండిల్బార్ మీసాలతో షార్ట్ హెయిర్ తో, సందీప్ కిషన్, జయరామ్ స్పోర్ట్స్ ఇంటెన్స్ లుక్ లో కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో చాలా క్యూరియాసిటీని పెంచుతోంది. ఫస్ట్ క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఎస్ జె సూర్య, సెల్వారాఘవన్, అపర్ణ బాలమురళి, దుషార విజయన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఓం ప్రకాష్ డీవోపీ గా చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్ గా , జాకీ ప్రొడక్షన్ డిజైనర్గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్గా వ్యవహరిస్తున్నారు.

## విశ్వక్ సేన్ అతిథిగా ముఖ్య గమనిక ప్రీ రిలీజ్



విరాన్ ముత్తంశెట్టి హీరోగా లావణ్య హీరోయిన్గా శివిన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మరియు సాయి కృష్ణ నిర్మాతలుగా కొత్త దర్శకుడు వేణు మురళీధర్. వి దర్శకత్వంలో వస్తున్న సినిమా ముఖ్య గమనిక. ఇప్పటివరకు రిలీజ్ అయిన పాటలు, టీజర్ మరియు ట్రైలర్ కు భారీ స్పందన లభిస్తోంది. హీరో విశ్వక్ సేన్ ముఖ్యఅతిథిగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ సినిమాని ఫిబ్రవరి 23న గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ : విరాన్ నేను జిమ్ ఫ్రెండ్స్. చాలా మంచి వ్యక్తి. వెనక ఎంత బ్యాగ్రౌండ్ ఉన్న తన సొంత కష్టం మీద పైకి రావాలనుకుంటున్నాడు. విరాన్ నన్ను అన్నా అంటాడు కానీ నేను విరాన్ని అన్నా అని పిలవాలి. ఫిబ్రవరి 23న ఈ సినిమా రిలీజ్ అవుతుంది విరాన్కి ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని టీమ్ అందరికీ కూడా పెద్ద విజయం అందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ వేణు మురళీధర్ మాట్లాడుతూ : ఈవెంట్ కి ముఖ్య అతిథిగా వచ్చి మా సినిమాను సపోర్ట్ చేస్తున్న విశ్వక్ సేన్ గారికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు. నేను ఇవాళ ఈ పొజిషన్లో ఉన్నాను అంటే కారణం అల్లు అర్జున్ గారు. విరాన్ ముత్తంశెట్టి ఈ సినిమా ఒప్పుకోవడం నా అదృాష్టం. సమయాన్ని కరెక్ట్గా పాటించే వ్యక్తి. హీరోయిన్ లావణ్య చాలా బాగా చేసింది. కిరణ్ అందించిన మ్యూజిక్ చాలా బాగా వచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్కి ప్రత్యేక కృాతజ్ఞతలు అన్నారు.

## బాబు నెం1 బుల్ షిట్ గయ్ ట్రైలర్ చాలా డిఫరెంట్గా వుంది



బిగ్ బాస్ ఫేం, యంగ్ ట్యాలెంటెడ్ అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు హీరో హీరోయిన్స్గా లక్ష్మణ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం బాబు నెం1 బుల్ షిట్ గయ్. డీడీ క్రియేషన్స్ బ్యానర్ పై దండు దిలీప్ కుమార్ రెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో బేబీ చిత్ర నిర్మాత ఎస్కేఎన్, దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత వివేక్ కూచిభొట్ల ముఖ్య అతిధులుగా హాజరైన ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ వేడుక గ్రాండ్గా జరిగింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు సాయిరాజేష్ మాట్లా డుతూ.. ఈ సినిమా ట్రైలర్ అద్భుతంగా అనిపించింది. నాకు చాలా నచ్చింది. ఒకే ట్రైలర్ లో విభిన్న ఎమోషన్స్ ని చూపించడం బావుంది. సినిమాకి చాలా మంచి పాజిటివ్ బజ్ వుంది. అర్జున్ కళ్యాణ్ లో ఎప్పుడూ ఫైర్ తో ఉంటాడు. తనలో ఆ క్యాలిటీ నాకు చాలా నచ్చుతుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద విజయం సాధించాలి' అని కోరారు. నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. డీడీ క్రియేషన్స్ పెద్ద బ్యానర్ అవ్వాలి. అర్జున్ కళ్యాణ్ చాలా కష్టపడి పని చేసే తత్త్వం వున్న నటుడు. ఆయన ఇంకా పెద్ద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. కుషితకి కూడా మంచి భవిష్యత్ వుంది. ఈ సినిమా ట్రైలర్ చాలా బావుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

## పారిజాత పర్వం పాట



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పారిజాత పర్వం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్, కాన్సప్ట్ టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'నింగి నుంచి జారే' పాటని విడుదల చేసి పారిజాత పర్వం మ్యూజిక్ జర్నీని ప్రారంభించారు. కంపోజర్ రీ ఈ పాటని క్యాచి మెలోడీగా అద్భుతంగా స్వరపరిచారు. కిట్టు విస్సాప్రగడ ఆకట్టుకునే సాహిత్యం అందించిన ఈ పాటని హరి చరణ్, లిప్సిక చాలా ప్లజెంట్గా ఆలపించారు. ఈ పాటలో చైతన్య రావు, మాళవిక సతీశన్ కెమిస్ట్రీ మెస్మరైజింగా వుంది. బాల సరస్వతి కెమరామెన్గా పని చేస్తున్న ఈ చిత్రానికి రీ సంగీతం అందిస్తున్నారు. సశాంక్ వుప్పుటూరి ఎడిటర్గా ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అనంత సాయి సహా నిర్మాత.

# ఆపరేషన్ వాలెంటైన్ ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్ పంచుతుంది



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ బిగ్గెస్ట్ ఏరియల్ వార్ డ్రామా ఆపరేషన్ వాలెంటైన్ టీజర్, ఇతర ప్రమోషన్ కంటెంట్ ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకోవడంతో థియేట్రికల్ ట్రైలర్పై భారీ అంచనాలు నెలకొన్నాయి. హిందీ, తెలుగు భాషల్లో ఈ సినిమా ట్రైలర్ను సల్మాన్ఖాన్, రామ్చరణ్ లాంచ్ చేశారు. ఐఎఎఫ్ అధికారి అయిన అర్జున్ దేవ్ (వరుణ్ తేజ్)కి గతంలో జరిగిన ఒక సంఘటన కారణంగా పీడకలలు వస్తుంటాయి. కానీ అది అతని వైఖరి, విధానాన్ని మార్చలేదు. అతను మొండి పట్టుదలగల వాడు. రాడార్ ఆఫీసర్ సోనాల్ (మానుషి చిల్లర్)తో ప్రేమలో ఉన్న అడ్వంచర్ లవర్. మరోవైపు పుల్వామా దాడిలో 42 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణిస్తారు. ఇంతకుముందు ఓటమిని ఎదుర్కొని భారత వైమానిక దళం శత్రువులపై వైమానిక దాడిని ప్రకటిస్తుంది. టీంకు నాయకత్వం వహిస్తున్న అర్జున్ తన యుద్ధ విమానానికి గ్రెనేడ్ తగలడంతో ప్రమాదంలో పడతాడు. అయితే, అతనికి మార్గనిర్దేశం చేసేందుకు రాడార్ ఆఫీసర్ సోనాల్ వుంటుంది. వరుణ్ తేజ్ అద్వం చరస్ స్క్వాడ్రన్ లీడర్గా అద్భుతంగా ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమో షనల్ సీన్స్ రెండింటిలోనూ అదరగొట్టారు. యూనిఫాంలో వరుణుడిని చూడటం కన్నుల పండువగా వుంది. మానుషితో కెమిస్ట్రీ బాగా కుది రింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మాట్లా డుతూ.. మన దేశంలో సినిమా అనేది బిగ్గెస్ట్ ఎంటర్ టైన్మెంట్. సరదాగా కాలక్షేపం చేయాలంటే అందరు ముందు సినిమా వైపు వెళ్తారు. ప్రేక్ష కులు కష్టపడి సంపాదించిన డబ్బుని టికెట్ రూపంలో మాకు ఇస్తారు. ప్రేక్షకులు ఖర్చుపెట్టే డబ్బులకి న్యాయం చేయాలని ఎప్పుడూ ప్రయత్ని స్తుంటాను. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి కష్టపడుతుం టాను. ప్రేక్షకులకు కొత్త కథ చూపించాలనే ప్యాషన్ నాకు, మా టీంకు వుంది. అందుకే 'ఆపరేషన్ వాలెంటైన్'లాంటి సినిమాని తీయగాలిగాం. తెలుగులో మొట్టమొదటి ఏరియల్ ఫిల్మ్ అవ్వబోతుంది. చాలా కొత్తగా, ఎడ్జ్ అఫ్ ది సీట్ కూర్చుని గూస్ బంప్స్ మూమెంట్స్ ని ఎంజాయ్ చేసే చాలా సీన్స్ ఇందులో వున్నాయి. మార్చి 1న ఈ సినిమాని చాలా గర్వంగా గుండెలు నిండా దేశ భక్తితో చూసి మన జవాన్స్ కి సెల్యూట్ కొడతారు ప్రేక్షకులు. మార్చి 1న థియేటర్స్ లో కలుద్దాం జై హింద్ అన్నారు.



## సూపర్ హిట్ ఫ్రాంచైజీలో

భరత్ అనే నేను సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కియారా అద్వానీ ప్రస్తుతం రామ్ చరణ్కి జోడీగా గేమ్ చేంజర్ చిత్రంలో నటిస్తున్న విషయం తెల్సిందే. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న గేమ్ చేంజర్తో పాన్ ఇండియా ప్రేక్షకులను ఈ అమ్మడు పలకరించబోతుంది. హిందీ చిత్రం సత్యప్రేమ్ కి కథ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తో పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు రణవీర్ సింగ్ తో కలిసి డాన్ 3 సినిమాలో నటించేందుకు ఎంపిక అయ్యింది. డాన్ తో ఇప్పటికే షారుఖ్ ఖాన్ తనదైన ముద్ర వేశాడు. ఇప్పుడు అదే ఫ్రాంచైజీ లో రణవీర్ సింగ్ సినిమా చేయబోతున్నాడు. లీక్ ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రూపొందబో తున్న డాన్ 3 సినిమాలో రణవీర్ సింగ్కి జోడీగా కియారా అద్వానీ ఎంపిక అయినట్లుగా అధికారికంగా ప్రక టన వచ్చింది. ఈ సినిమాకు శంకర్ ఎహసాన్ లాయ్ సంగీ తాన్ని అందిస్తున్నాడు. భారీ అంచనాల నడుమ మాస్ కమర్షియల్ యాక్షన్గా ఈ సినిమా రూపొందబోతుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరువుకుంటున్న డాన్ 3 సిని మాను 2025 సంవత్సరంలో విడుదల చేసే అవకా శ్యలు ఉన్నాయి. ఈ సినిమా గతంలో వచ్చిన డాన్ సినిమాకు ఏమాత్రం తీసిపోకుండా ఉంటుంది అంటూ మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. ఇలాంటి క్రేజీ సినిమాలో కియారా నటించే ఛాన్స్ దక్కించుకోవడంతో ఆమె బాలీవుడ్లో మరింత బిజీ అయ్యే అవకాశాలున్నా యని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.

## ఆగదిక చారి 111 ఆపరేషన్ రుద్ర



చక చక మొదలిక... సాహసాల యాత్ర ఆగదిక... ఇది ఆపరేషన్ రుద్రనేత్ర అని 'చారి 111' టీమ్ అంటోంది. స్టైలిష్గా పిక్చరైజ్ చేసిన థీమ్ సాంగ్తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు యూట్యూబ్లో ఆ సాంగ్ వైరల్ అవుతోంది. 'వెన్నెల' కిశోర్ కథానాయకుడిగా నటించిన సినిమా 'చారి 111'. టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహించారు. ఇందులో సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి. మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా 'చారి 111' థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఆపరేషన్ రుద్రనేత్ర" అంటూ సాగిన ఈ పాటను సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి రాయగా... 'జవాన్' ఫేమ్ సంజీత భట్టాచార్య ఆలపించారు. సైమన్ కె కింగ్ మంచి స్టైలిష్ ట్యూన్ అందించారు. స్టైలిష్గా డిజైన్ చేసిన లిరికల్ వీడియో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. భారీ సినిమాలకు తీసిపోని రీతిలో సినిమాను తెరకెక్కించారని సాంగ్ చూస్తే తెలుస్తోంది. ప్రొడక్షన్ వేల్యూస్ ఉన్నత స్థాయిలో ఉన్నాయని అర్థం అవుతోంది. 'చారి 111' థీమ్ సాంగ్ విడుదలైన సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ "మా సినిమాలో ఒక్కటే సాంగ్ ఉంది. స్టార్టింగ్ టైటిల్స్లో వస్తుంది. ఈ పాటను నేపథ్య సంగీతంలో ఉపయోగించాం. ఆల్రెడీ విడుదలైన ట్రైలర్ ఫెంటాస్టిక్ రెస్పాన్స్ అందుకుంది. వెన్నెల కిశోర్ గారిని ఇంతకు ముందెప్పుడూ ఇలా చూడలేదని ప్రేక్షకులు చెబుతున్నారు.

## సిద్ధార్థ్ రాయ్ని ఒక ఛాలెంజ్గా తీసుకొని చేశాను

టాలీవుడ్లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ సిద్ధార్థ్ రాయ్తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్, పాటలు హ్యూజ్ బజ్ని క్రియేట్ చేశాయి. ఫిబ్రవరి 23న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో దీపక్ సరోజ్ విలేకరుల సమావేశంలో చిత్ర విశే షాలని పంచుకున్నారు. చైల్డ్ ఆర్టిస్ట్గా చాలా సినిమాలు చేశాను. 2016 వరకూ యాక్టివ్గా చేస్తూనే వున్నాను. మిణుగు రులు చిత్రంలో చేసిన పాత్రకు నంది అవార్డ్ కూడా వచ్చింది. అప్పుడే సినిమాలపై మరింత ప్యాషన్ పెరిగింది. తర్వాత ఓ ఐదేళ్ళు చదువుకున్నాను. ఎంబీఏ పూర్తయిన తర్వాత ఫ్యామిలీ బిజినెస్ లోకి వచ్చాను. ఈ సమయంలో దర్శకుడు యశస్వీగారు సంప్రదించారు. కథ విన్నాక షాక్ అయ్యాను. అసలు అలాంటి పాత్ర చేయగలనా? అనుకున్నాను. యశస్వీగారు నన్ను బలంగా నమ్మారు. అలా సిద్ధార్థ్ రాయ్ మొదలైయింది. సిద్ధార్థ్ రాయ్ పాత్ర చాలా లాజికల్గా ఎక్స్ట్రీమిజంలో వుంటుంది. తను చాలా నాన్ రియాక్టివ్గా ఉంటాడు. దాన్ని ప్రాక్టీస్ చేయడానికి నాకు చాలా సమయం పట్టింది. దాదావు రెండు నెలలు పాటు చాలా విషయంలో నాన్ రియాక్టివ్గా వుండటాని ప్రయత్నించాను.



కొంత ఫిలాసఫీ కూడా చదివాను. రెండు నెలలు పాటు ఒక ఎమో షనల్ స్టెబిలిటీ అయితే వచ్చింది. కానీ మళ్ళీ పోయింది. ఎందుకంటే అదే సిద్ధార్థ్ రాయ్ మళ్ళీ ఎమోషనల్ అయిపోతాడు. మొదట్లో ఎంత కంట్రోల్గా ఉంటాడో తర్వాత అంత అన్ కంట్రోల్ అయిపో తాడు. అలా జ్ఞానోదయం వచ్చినట్లే వచ్చి మళ్ళీ పోయింది (నవ్వుతూ). ఇది ప్లెయిన్ క్యారెక్టర్ కాదు. దిని కోసం చాలా ప్రిపేర్ అయ్యాను. అనుకున్నట్లు వస్తుందా రాదా అనే విషయంలో ఒత్తిడి కూడా వుండేది.

## దీక్షిత్ శెట్టి, శశి ఓదెల కింగ్ - జాకీ - క్వీన్

బ్లాక్బస్టర్ చిత్రం దసరాలో దీక్షిత్ శెట్టి తన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. నటుడు శశి ఓదెల, దీక్షిత్ శెట్టి, యుక్తి తరేజా కాంబోలో ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్పై ఓ సినిమా రాబోతోంది. ఈ ప్రాజెక్ట్ ఈ ప్రతిష్టాత్మక బ్యానర్లో 8వ



సినిమాగా తెరకెక్కుతోంది. కె.కె ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి.. 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియాడికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవలే కాన్సెప్ట్ గ్లింప్స్తో ప్రాజెక్ట్ను ప్రకటించిన సంగతి తెలిసిందే. మేకర్స్ రీసెంట్గానే లాంఛనంగా పూజా కార్యక్రమాలను పూర్తి చేశారన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల ప్రారంభ సన్నివేశానికి క్లాప్ కొట్టారు. ఈ చిత్రానికి సంబంధిం చిన టైటిల్ను ప్రకటించారు. ఈ చిత్రంలో కింగ్గా దీక్షిత్ శెట్టి, జాకీగా శశి ఒదెలా, క్వీన్గా యుక్తి తరేజా కనిపించబోతోన్నారు. అందుకే ఈ చిత్రానికి కింగ్ - జాకీ - క్వీన్ అనే టైటిల్ను పెట్టారు.

## లవ్ రొమాంటిక్ థ్రిల్లర్గా వాస్తవం



మేఘశ్యాం, రేఖ నిరోష హీరో హీరోయిన్లుగా అంజని సూట్ ఫిలిమ్స్ సంస్థ పై ఆదిత్య ముద్గల్ నిర్మా తగా జీవన్ బండి దర్శకత్వంలో వస్తున్న సినిమా వాస్తవం. ఈ సినిమాకి పెద్దపల్లి రోహిత్ (పి. ఆర్) మ్యూజిక్ అందించారు. ఈ సినిమా నుంచి గతంలో విడుదలైన ఫస్ట్ లుక్ మరియు సాంగ్స్ కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. అదేవిధంగా ఈరోజు రిలీజ్ అయిన టీజర్ కి సినిమా పైన అంచనాలు పెంచేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాత ఆదిత్య ముద్గల్ మాట్లాడుతూ : ఈ సినిమా ఇష్టంతో చాలా కష్టపడి తీసాం. డైరెక్టర్ జీవన్ చెప్పిన కథ తీసిన విధానం చాలా బాగుంది. హీరో మేఘశ్యాం హీరోయిన్ రేఖా నిరోషా చాలా బాగా నటించారు. పి. ఆర్ అందించిన మ్యూజిక్ కి చాలా మంచి స్పందన లభిస్తోంది. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని ప్రేక్షకులు ఆశీస్సులు ఎప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు జీవన్ బండి మాట్లాడుతూ : ఈ కథ నేను చెప్పినప్పుడు నన్ను నమ్మి ఈ సినిమాను ప్రొడ్యూస్ చేసిన ప్రొడ్యూసర్ ఆదిత్యగారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాలో చేసిన ప్రతి చిన్న క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. నా టెక్నీషియన్స్ అందరూ ఆర్టిస్టులు నాకు చాలా సపోర్ట్. పి. ఆర్ అందించిన మ్యూజిక్ చాలా బాగా వచ్చింది. హీరో మేఘశ్యాం హీరోయిన్ రేఖ నిరోషా చాలా బాగా నటించారు. కచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది. మీ అందరి సపోర్ట్ ఆశీ స్సులు ఎప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

## హలో బేబీ పోస్టర్ లాంచ్

ఎస్ కె ఎల్ ఎమ్ పిక్చర్స్ నిర్మాణంలో హీరోయిన్ కావ్య కీర్తి ప్రధాన పాత్రలో హలో బేబీ చిత్రాన్ని నిర్మించారు నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ. ఈ చిత్రం పోస్టర్ ను దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్ విడుదల చేశారు. భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటి హాకింగ్ విత్ సోలో క్యారెక్టర్ తో నిర్మించబడ్డ చిత్రం ఈ హలో బేబీ. అతి త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ



చిత్రం పోస్టర్ చూడ్డానికి హాలీవుడ్ స్టైల్ లో ఉందని కొత్త స్థానాన్ని ఎప్పుడూ కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని మంచి ఫ్యాషన్ ప్రొడ్యూసర్ అయినటువంటి ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు వీరశంకర్. ప్రొడ్యూసర్ ఆదినా రాయణ మాట్లాడుతూ ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఈ మూవీ చేసేట ప్పుడు కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకంతో చేసామని, ఈ చిత్ర దర్శకుడు రామ్గోపాల్ రత్నం అద్భుతంగా తెరకెక్కిం చారని అన్నారు. హీరోయిన్ కావ్య కీర్తి నటన అద్భుతం అని కొనియాడారు. ఒక అమ్మాయి మొబైల్ హ్యాక్ చేస్తే ఏం జరగబోతుంది, ఏం జరిగింది అనే కథతో సినిమాని అద్భు తంగా తీశామని అతి త్వరలో సినిమా రిలీజ్ కూడా కాబోతుందని చెప్పుకొచ్చారు. ఈ చిత్రానికి కెమెరామెన్ రమణ.కె నాయుడు, మ్యూజిక్ డైరెక్టర్ సుకుమార్ పమ్మి, ఎడిటర్ సాయిరాం తాటిపల్లి.

## మెగా ఫోన్ పట్టుకోబోతున్న అన్నే



అప్పుడెప్పుడో భానుమతి.. ఆ తర్వాత సావిత్రి, ఆపై విజయ నిర్మల.. ఆ తర్వాత బి జయ.. ఇలా తరానికి ఒక్క లేడీ డైరెక్టర్ కనిపిస్తుంటారు. ఏ ఇండస్ట్రీలో అయినా అంతే. కానీ ఇప్పుడు ట్రెండ్ మారుతుంది. ఇప్పుడు లేడీ డైరెక్టర్స్ చాలా మంది వస్తున్నారు. మెగా ఫోన్ పట్టి తమ సత్తా చూపిస్తు న్నారు. తెలుగు ఇండస్ట్రీలో ఈ మధ్య కాలంలో కొందరు లేడీ డైరెక్టర్స్ వచ్చి సత్తా చూపిం చారు. విజయాలు కూడా అందుకున్నారు. అలా మొద లైంది, కల్యాణ వైభోగమే, ఓ బేబీ సినిమా లను డైరెక్ట్ చేసి నందిని రెడ్డి మంచి దర్శకురాలు అనిపించుకున్నారు. అలాగే 2021 యేడాదిలో వరుడు కావ లెను సినిమాతో లక్ష్మి సౌజన్య... ఆ తర్వాత విడుదలైన పెళ్లి సంద్రా సినిమాతో గౌరీ డైరె క్టర్స్ పని చేసారు. తాజాగా పలు సినిమాల్లో హీరోయిన్గా నటించిన సంజన అన్నే కూడా దర్శ కత్వ భాద్యలు చేపట్టబోతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044